శ్రీ

సంగీతపాశుపతార్జునము.

ఇది,

మ॥ రా॥ శ్రీ గాడేపల్లి సూర్యనారాయణశర్మగారిచే

రచియింపంబడి,

రాజమండ్రికాపరస్థులయిన

కర్రా అచ్చయ్యగారిచే

మొదటికూర్పు.

సి. హెచ్చి. కైలాసరావు బ్రదర్సువారి
కమలా ముద్రాక్షరశాలయందు
ముద్రించి ప్రకటింపఁబడియె.

కాకినాడ.

1912.

ఈనాటకమందు వచ్చుపాత్రలు.

పురుషులు

ఇంద్రుఁడు — దేవతలరాజు.

బృహస్పతి — దేవగురువు.

వరుణుఁడు — దిక్పాలకులలోనొకఁడు.

నారదుఁడు — దేవమౌని.

వ్యాసుఁడు — భారతగ్రంథకర్తయగుముని.

అర్జునుఁడు — పాండవమధ్యముఁడు కథానాయకుఁడు

శంకరుఁడు — పరమేశ్వరుఁడు

భృంగి — ప్రమథులలోనొకఁడు.

మాతలి — ఇంద్రసారథి.

ఎఱుకలు (నాగఁడు-వీరఁడు) } మహారణ్యనివాసులు.

మునిబాలురు — మునిశిష్యులు.

నందుఁడు-గోపుఁడు — స్వర్గపాలకులు.

ధుంభలంబోదరులు — రాక్షసులు.

స్త్రీలు.

ద్రౌపది — పాండవులవనిత.

పార్వతి — పరమేశ్వరి.

ఊర్వశి — అప్సరస.

ఛాలి — ఊర్వశి చెలికత్తె.

ఓమ్

శుభమస్తు. అవిఘ్నమస్తు.

సంగీత పాశుపతార్జునము.

నాంది

॥ శ్రీరంజిల్లఁగఁ బార్వతీరమణి తాఁ జిత్తంబులోఁ బొంగుచున్
మారఘ్నుండితఁడంచుఁ గౌఁగిటనునర్ బంధించెఁ దాపంబు వ్రా
నారా! యంచుఁ బ్రియంబులొందుశివుఁ డయ్యార్త్రావనుండర్జున
క్ష్మారాట్పాశుపతాస్త్రదాతమిము సంపత్ప్రిధులన్ జేయుతన్॥

[నాంద్యనంతరమున సూత్రధారుఁడు ప్రవేశించును.]

సూత్రధారుఁడు— హా! హా! పరాత్పరుని కారుణ్యము! భక్తవత్సల బిరుదాంకుఁడన నాతఁడేకదా! (సభవైపుఁ జూచి) ఓహో! ఏమిది! సుగుణపారావారులగు సభాస్థాతులాజ్ఞాపించినమాటయే మఱచితి! నీతిప్రబోధకమగు నాటకమే దేనిఁ బ్రదర్శింపుమనికదా? నటినిఁ గనుగొందును. (తెరవయిపుఁ జూచి) నటీ! నీవలంకరించుకొనుటయైన యెడల నొకసారి నిటురమ్ము. [అంతమారిషుఁడు ప్రవేశించును]

మారిషుఁడు— (తనలో) మోహించి మీఁదఁబడిన వేశ్యామణిని దల్లియని వదలిన యీతనికన్న సుగుణసంపన్నుఁడుండునా? (సూత్రధారుఁజూచి (ప్రకాశముగా) బావా! యిదిగో వచ్చితి.

సూత్ర— మారిషా నిన్నుఁబిలువలేదే! నీచెల్లెలేది?

మారి— ఆమె యేదియో యొకనాటకముఁ జదివి మనవారికి బోధించుచున్నది.

సూత్ర— సరే పోనిమ్ము! నీవయినను నాపనికి గొంతరావు యీసభాసదుల యాజ్ఞ విందువా?

మారి— (వినుగుతో) ఏదోనొక నాటకమాడుమనియేనా?

సూత్ర— ఏమట్లువినుగుఁజెందెదవు?

మారి— ఎక్కడజూచిన నాటకులే వారికిఁదోడుగా నాటకములు బయల్దేరి వారికొంపలు ముంచుటచే.

సూత్ర— ఏమిమారిష! నీచెల్లెలికి నిక్కముగఁ బెద్దన్నయ్య లాగుంటివి!!

గీ॥ సంఖ్యపెక్కుటచే దోష ♦ సంక్రమముగు
నంచునెంచఁదగునె? విద్య ♦ కంతమున్నె?
తారతమ్యతపెక్కుతోఁ ♦ దనరెనేని
మంచిచెడ్డలుబాగుగా ♦ మసలుగాదె?॥ 2

కావున నూరినిండ నాటకులుఁడఁబట్టియు దేశమునిండ నాటకములుండఁబట్టియుఁ జెడుగులేకపోవుటయేఁగాక మఱింత మంచియే కలదు. ఒకవేళ రసవిహీనములగు నవియే పెక్కయిన సరసములకు వన్నెమఱింత హెచ్చుఁగదా?

మారి— (నవ్వుచు) కర్తవ్యాంశమునకురాక దూరముగఁబోదువేల?

సూత్ర— నీవులాగితివికాన. నీతిదాయకమయిన నాటకమేదియొకదా

మారి— నాకుఁ దారతమ్యములు తెలియవుగాని నేనిప్పుడే యొకనాటకమువింటిని.

సూత్ర— దానిపేరు ?

మారి— పాశుపతార్జునము.

సూత్ర— (స్మృతి నభినయించి) ఔనౌనదియే నాకిపుఁడు ప్రదర్శనీయమనితోఁచెడి.

మారి— అదిక్రొత్తదెట్లుండునోకదా !

సూత్ర— నీవు వినినంతవఱకెట్లున్నదో చెప్పుము.

మారి— నాకుఁ దోఁచినట్లు నక్కడివారనుకొనునట్లు చెప్పెదవినుము

గీ॥ శైలికఠినంబుగాదుహా ♦ స్వరసముచ్చ
టచ్చటనుబుకుచుండుఁగా ♦ సంతరార్ద్ర
మును జెలంగుశృంగారాదు ♦ లును మెలంగు
బలుమెఱుంగుఁబరంగు న ♦ భంగురగతి ॥ 3

సూత్ర— గుణగ్రహణపారీణులగు సభాసదులే దానిస్వారస్య మెఱుంగఁగలరు రమ్ముపోదము. (పోఁబోవ)

మారి— (చేయిఁబట్టుకొని) కవినామము జెప్పకయే యెక్కడకుఁబోయెదవు.

సూత్ర— నీవెఱుఁగవా ?

మారి— నీవుచెప్పకున్న నెట్లుతెలియు ?

సూత్ర— గీ॥ విద్యకిల్లుఁగాడేపల్లి ♦ సద్యశోన[illegible]
యంబు వేంకటశాస్త్రిజ్యే ♦ ష్ఠా[illegible]
రాజమాంబాతనూజుఁడై ♦ రహిఁ[illegible]ంగు
సూర్యనారాయణార్యుండు ♦ సూవె! కర్త ॥

మారి— బావా! పదునెన్మిదేండ్ల బాలుఁడు కాఁడా యితఁడు?

సూత్రి— ఔనట్లే వినియున్నాను

మారి— సరే! పోవుదు

సూత్ర— (ఆపి) మానాటకము చూచి పోవుదుగాని యాఁగుము.

(సభతో) ఓసభాసదులారా?

మ॥ అమరప్రాభవమంత చూచి వనమందా ♦ ద్రౌపదీదీనవా
క్యములాలించి కిరీటిశంకరులసం ♦ గ్రామంబులో నిల్చి మో
దముతో నూర్వశిచర్యలెఱఁగ నిరణ ♦ స్థానుండు పార్థుండొన
ర్చుమహత్కార్యము గాంచి మంచిరసికుల్ ♦ శోధించి మో
దింపుఁడీ॥ 5

[నిష్క్రమింతురు]

ఇది ప్రస్తావన.

ఓం

శుభమస్తు.

పాశుపతార్జునము.

ప్రథమాంకము.

1 వ రంగము—సుధర్మ.

[ఇంద్రనారదబృహస్పతివరుణాదు లుచితాసనోపవిష్టులై
ప్రవేశించుచున్నారు.]

ఇంద్ర—గురూత్తమా! ఎల్లప్పుడు సురపురంబు బ్రతుకు దినదినగండంబై నాప్రారబ్ధవశంబున నిట్లే యుండవలెనా?

ఉ॥ లోకములోన రాజవరు లుంగల రెందఱో వారివారల కా
నాకపురంబు సంబలె న నారతముం భయమొందఁ జేయువ
స్తోకరిపువ్రజంబుకయి తొందర కల్గకపోదు కాని బల్
కాకులయట్లు లెప్పుడును గాచుకసిల్గులఁ బెట్టిరే మొటకా॥ 1

నాకర్మం బేమియో కాని నామనం బెప్పుడును ఏశత్రువులువచ్చి ముట్టడింతురో యనియు నేక్రూరులు దేవబృందముం గందునొందింపఁ జూతురో యనియునే జంకుచు నెదిరిబలముఁ జూచుకొన్నను గుదుటఁ బడక దడదడఁ గొట్టుకొనుచునే యుండును.

బృహ—అమరనాయకా! ఆపద లెంతటివారికిని రాకతప్పవు. రాజ్య

మున్నదన్నప్పుడు శత్రువులు నుండకపోరు. శత్రువు లున్నయెడఁ గెల్పోటములు మానవు. ఒక్కచో నోడినంతమాత్రమున నీవంటివానికే యధైర్యదేవ తావేశమైనయెడల మొన్న నాకుఁ గాలకేయులవలనఁ జరిగిన పరాభవమున కేమికావలసినది? కావున నెట్టులైన నీశత్రుల నిర్జించుకర్జం బాలోచింపుము.

నార—అన్నిటి కేమికాని సర్వసురనికరంబునకు గురుండై పూజ్యుండైన నీబృహస్పతిని వాశుక్రహతకుపంపున నొక యసురవీరుఁడు—

గీ॥ కాలుసేతులు గట్టిగాఁ ♦ గలియఁగట్టి
క్రిందఁ బడఁద్రోసి పెత్తురు ♦ చిందునటులు
గడ్డ మాడించి నవ్వుచుఁ ♦ గార్లు పెక్కు
ప్రేలెనట వింటిమే యిట్టి ♦ వింత లెపుడు? 2

అందఱు—హర! హర!

వరుణ—(లేచి) గురూత్తమా! ఓనిర్జరప్రభూ! ఓనారదా! యిదివఱ కెందఱో మనవీటిపై దండు విడిసిరి, యెందఱితోడనో యుద్ధముఁ జేసితిమి. ఎందఱినో నిర్జించితిమి. మఱియెందఱో మనల నోడఁబుచ్చిరి కానియిట్టియుద్ధము నిట్టిశత్రువుల నిట్టిపరాభవముల నెప్పుడుం గని విని యెఱుఁగము.

గీ॥ రిపుపురంబు లగాధవా ♦ ర్ధినిఁజెలంగుఁ
దైత్యబలములు నిసుకప్రాఁ ♦ తరలబోలు
వారిధాటికోర్వఁగ శూల ♦ పాణి కగునె?
దనుజక్రౌర్య మనుభవించు ♦ మనకె యెఱుక!

మొన్న నాపడ్డపాట్లు నానోటనే వినుండు—

గీ॥ వారిదెబ్బకు గుఱ్ఱంబు ♦ పాఱిపోయెఁ
బాశములు వారిముందట ♦ వమ్ములయ్యె
బలములచ్చటఁ దమకాలి ♦ బలముఁజూపె
నెక్కటిగనున్న ననుఁబట్టి ♦ నొక్కివేసె॥ 4

మరియు నోవిబుధులారా?

గీ॥ ఏమిచెప్పుదు నటమీఁద ♦ నేఁపుమీఱి
మొండిరక్కసులందఱు ♦ మూఁగి నన్ను
నీబలం బింతయేన యో ♦ నీచ! యనుచు
నమితముగఁ దిట్టి ముఖముపై ♦ నుమిసి రకట॥ 5

ద—హార! హార! వారెంతటికైన సాహసింతురు. కార్యమునకుం దోడు సామర్థ్యము నొసంగిన దేవు ననవలయునే కాని వేఱయే మున్నది? దాయాదుల కుండవలసిన కోపము వంశనుఁ గలిగిరి. ఏమిసేయుదుము? ఇట్టివారికి మృత్యువుకూడ వెఱచు నని తలఁచెదను.

ప—అయ్యో! మొన్న మనమృత్యుదేవి కైనపాట్లఁ దమ రెఱుఁగరు కాఁబోలు! అట్లైన వినుండు. ముందెంతో యార్భాటంబున రక్తారుణనేత్రయై పండ్లు పటపటఁ గొఱుకుచు మ్రింగఁబోయిన మనమృత్యుదేవిని బలువురు చుట్టుముట్టి యెట్టకేలకుఁ గ్రిందఁ బడఁద్రోసి

మా॥ కాలుం జేయియుఁ ద్రాటితోడ బిగియం♦గాఁగట్టి బల్వాడియా
వాలుం బుచ్చుక జుట్టుగోసి మఱి స♦ర్వాంగంబైన కీళ్లూడఁగా
వాలారుం గుసుపంబులం బొడిచి యా ♦ పాపంబునన్ బోక నీ
యాలీ యమ్మ యటంచుదిట్టి రసురు♦ల్హా! యిట్లనే యుండునే? 6

బృహ—శివ! శివ! మృత్యుదేవతకేనా! యిట్టిపరాభవము? ఆహా! ఇఁక వీరి నిర్జించువా రెందునను లేరుకాఁబోలు! మృత్యుదేవినే నిర్జించువీరికి వేఱె మృత్యువుండునా? అయ్యయ్యో! యిట్టివింత లెం దైనఁ గంటిమా? ఇఁక వీరిముందు నా వైకుంఠవాసుఁడును గడ్డిపోరకకు మాఱుఁడని తలఁచెదను. ఆహా! లోకం బెంతవింత గా మాఱినది?

క॥ శిష్టులు జగతినిఁ బొందెడు
కష్టములకు లెక్కలేదు ♦ కర్మ మదేమో?
దుష్టతతి కష్టమెఱుఁగకె
యిష్టసుఖంబులను జెంది ♦ యెంతయుఁ జెలఁగున్॥ 7

మఱియు—

గీ॥ శూరుఁడై యుండనేరఁడు ♦ సుజనుఁ డెవ్వ
శూరుఁడై యుండిన బలమ్ము ♦ సున్నయగును
బలముకలిగినఁ గ్రౌర్యంబు ♦ కలసితిరుగు
నొకటికల్గిన మఱియొక ♦ టకట? లేదు॥ 8

గార—(తనలో) ఆహా నామనం బిపుడెంతయు శోచనీయమై యున్నది! వేఁడివేఁడి పరమాన్నముండినను ఛాందసబ్రాహ్మణుఁడు నాలుక చుఱ్ఱుమని కాలుచుండినను వదలక మిగుల నాపేక్షతోఁ దినుభంగి నామనస్సు నత్యంతస్నేహితులైన బృందారకులకుఁ బరాభవములై ముప్పతిప్పలఁబడి మూఁడుచెఱువులనీరు ద్రాగుచుండినను జెఱుతపోరొకటి జరిగెఁగదా యని యూరక వెఱ్ఱి సంతోషముఁ బొందుచున్నది. నామనస్సునకు బుద్ధిలేకున్నను నాకైన బుద్ధియుండి వీరి కేదైన నొకయుపాయ మాలోచిం

చి చెప్పవలదా? ఇట్టిపనిఁ జక్కఁబెట్టువారి నేరిఁజెప్పినను నా పొట్టనిండించి వారికార్యముఁ జేయువానినిఁ జూడవలెఁ గాని నాపొట్ట కింతమట్టిఁగొట్టి కల్లబొల్లిసంధులఁ జేయు నిర్భాగ్యదామోదరులఁ జెప్పరాదు. అట్టివా రీదేవతలలో నెవ్వరైన నుందురా?

గీ॥ చావదెబ్బలఁ దినిరి యీ ♦ దేవగణము
వరములిచ్చెను బ్రహ్మ కా ♦ వరముఁ జెంది
శూలి భక్తులౌ దనుజుల ♦ నేలచంపు?
నింక నిర్జరారిని దీర్ప ♦ నేరు లేరు॥ 9

ఇంక నరులలో నెవ్వరైన నుండకపోదురా?

ఇంద్రు—అవునైన దేవా! మనదారసుతులతో మరల నష్టడవులఁ బడి కడు నిడుమలఁ గుడిచి యడలవలసినవారమేనా? అయ్యో!

సీ॥ బృందారకులకు నా ♦ నంద మొందించు నా
నందనం బకట! యే ♦ చంద మగునో?
పెక్కు క్రీలకు నిక్క ♦ యక్కటా! యీపురం
బే ఫక్కి నిక్కట్ల ♦ కెన్ని పడునో?
చింతామణీభద్ర ♦ సింహాసనం బిది
యేక్రూరరాక్షసుఁ ♦ డెక్కఁగలఁడొ?
నిత్యంబు నాపజ్జ ♦ నృత్యంబుఁ జేసెడి
కాంతాగణం బేరి ♦ పాంతఁబడునొ?
గీ॥ యక్కటకట! భార్యాపుత్రు ♦ లొక్కసరిని
మీఁదఁబడి యేడ్వ మనవారు ♦ మీఁది తెరువుఁ
గాన కెట్లు గాసిలుదురో ♦ మానభంగ
మునకు వెఱచి వనిత లెంత ♦ వనటఁ గంద్రో? 10

ఆహా! గురూత్తమా! యఖండనిర్జరప్రకరంబునకు నెంతకీడు మూఁడనై యున్నది? శత్రువు లెప్పుడు పైఁబడి నిర్జరుల నిర్జింతురో యను భీతిచేఁ గర్తవ్యాంశ మేదియుఁ దోఁపకున్నది. సకలకార్యంబులయందును నిర్జరుల కేలూఁతయగు తమయాలోచనం బేదియై యుండునో తెలియరాకున్నది. ఒకరిశరణు వేఁడుదమన్నను నేరును గానరారు. యుద్ధమొనర్తమన్న నాపా ట్లిదివఱకే యైనవి.

బృహ—నాయాలోచన కేమున్నది? అన్నియు నుడిగినవి. కాలవ్యత్యయంబున సుర లసురులచేఁ గసవు గఱవవలసివచ్చె. దీనికై చింతింపనేమిలాభము? ముఖముపై గడ్డవైచుక యుస్సిరో యనుకొనుచు నేకొండగుహలోనికో యేతుప్పచాటునకో పోయి మనమందఱము డాఁగియుండుటకు నోఁచికొంటిమి. నేఁటికి మనపుణ్యాము లిట్లు ఫలించినవి.

ఇంద్ర—అయ్యో! కాల మెంతలో మాఱినది! క్షణములో భిక్షుకుని రాజుగాను రాజు భిక్షుకునిగాను జేయు విధివైపరీత్యంబు కడుగడు నాశ్చర్యకరంబు.

నార—(తనలో) ఎంత వెట్టినైతిని! యూరక యాలోచించు చుంటినే! నరాంశాసంభూతుండైన యాయర్జునభూపాలశేఖరుండుండియుఁగూడ నెవరికొఱకో చూచు చుంటిని! (ప్రకాశము) ఓహో! బృందారకులారా! ఓసహస్రాక్షా! ఏల వావిడిచి చేలలై మీరీ చిఱుతకార్యమునకై వాపోయెదరు? దీనికి నొక యుపాయం బిపుడనాకుఁ బొడకట్టినది.

మ॥ నరనారాయణు లన్పురాణమునులన్ ♦ ధన్యాత్మకుండైన యా
నరుఁ డాపాండుధరాపతీంద్రునకు నా ♦ నందంబు పెల్లుబ్బ ని

ర్జరసామ్రాజ్యవహేంద్రిసాంద్రికరుణా ♦ సారోద్భవాత్మోద్భవుం
డు రణాస్త్రైర్యగభీరధైర్యుఁడుగ మే ♦ నుంచాల్చె లీలం ధరన్ ॥11

ఆదివ్యపురుషునినామం బర్జునుఁడు. అతనినామముఁ దలఁచినం తమాత్రమున సకలదిగంతశత్రుసంతానములు నొక్కమొగి నేయమనిలయమునకో పాటి డాఁగవలసినదే! శ్రీమన్నారాయణావతారుండైన శ్రీకృష్ణుఁ డీతనికి బావయే. వేఱ వర్ణించినేఁజెప్పనేల. అతనిఁగన్నతండ్రియగు మనయింద్రుఁడే యెఱుఁగును. అయిన నానోటఁగూడ వినఁదలఁతురేని.

ఉ॥ ఖండనమండలంబునఁ బ్ర ♦ భాకరదీప్తుఁడు వానికిన్ ధనుః
కాండము గాండివం బిఁక న ♦ ఖండబలాన్వితదేవరక్షితా
ఖండలఖాండవాటవిని గాల్చు ♦ ప్రతాపము నక్షయంబుగా
మండితమైనయమ్ముపొది ♦ మాటలికేటికి వానిధాటికై. 12

ఖాండవదహనకాలంబున నాతని నిశితవిశిఖాసారంబు నురలకం దటి కనుభవమే కాన వర్ణించి చెప్ప నవసరములేదని తలంచెద. ఇంకొకటి, యాతనిసుగుణగణంబుల గణింప నావాణీరమణునికైన నలవికాదు.

గీ॥ సత్యశీలత గహనవా ♦ సంబె చెప్ప
నార్త్రరక్షణ గయకథ ♦ యరసి పలుకు
శాంతభావంబు ద్యూతని ♦ శాంత మఱచు
సద్గుణంబులఁ గృష్ణుండు ♦ సాక్ష్యమిచ్చు॥ 13

ఇట్టిజగదేకవీరుఁ డక్కట మఱొక్కని నెక్కడ నీప్రముక్కడి రక్కసుల నుక్కడఁగింపఁ గనంగలేమని నొక్కి వక్కాణింపఁ గలను.

(నేపథ్యమున)

వనమయూరవృత్తము.

పామరమన్మథ ♦ భంజన! కాలా!
భూమిధరాత్మజ ♦ భూరివిలోలా!
నామనమందున ♦ నాటవదేలా
నీమహితాకృతి? ♦ నిర్జరపాలా! 14

నార—(తిరిగిచూచి) అల్లదిగో! కేవలపరమేశ్వరుఁబోలి యీశ్వరధ్యానంబు సల్పికొనుచుఁ గృష్ణద్వైపాయన మహామునీశ్వరుఁడిటె వచ్చుచున్నాఁడు.

(అంతవ్యాసమహామునిప్రవేశము; ఎల్లరు లేతురు.)

ఇంద్రు—దేవా! ఇంద్రుఁడు దేవర పాదారవిందములకు మ్రొక్కుచున్నాఁడు. (అనిమ్రొక్కును)

వ్యాస—ఇష్టప్రాప్తిరస్తు!

ఇంద్రు—దేవర యీయున్నతాసనము నధిష్ఠింతురుగాక!

వ్యాస—(అట్లుచేసి) వత్సా! కూర్చుండుము. నారదా! క్షేమమా? ఇప్పు డెద్దియో మహదంశమును గూర్చి ముచ్చటించుకొనుచున్నట్లున్నది.

ఇంద్రు—మహదంశమున కేమున్నది? కాలకేయాదిదుష్టరాక్షసకృత పరిభవంబులకై చింతించి వారిపాట్లఁబడ నొల్లక శరణాగతరక్షణబిరుదాంకు లేరుందురా యని విలపింప నీమహాత్ముఁడు నీమనుమఁడగు ధనంజయు నిరూపించి చెప్పుచున్నాఁడు. మహాత్ములఁ దెరువరయుఁడని సురనికరంబు నాముఖమున వేఁడుచున్నవి.

వ్యాస—తెరువున కేమున్నది? నామనుమఁడును నీకొడుకునైన యర్జునుఁ డీకార్యంబు చక్కఁ జేయఁగలఁడు.

ఇంద్రు—స్వామీ! ఆనాచిఖుతఁ డీకార్యమునకు సాహసింపఁగలఁడా?

వ్యాసు—సందియమేమి? ఆతఁడు నిరుపమానపరాక్రమశాలి. విజయుఁడు. అదియుఁ గాక మత్ప్రేరితుఁడై సోదరబోధితుఁడై యాతఁ డిపుడు పాశుపతాస్త్రసంపాదనకై హిమవన్నగప్రాంతకాంతారంబున నీశ్వరుంగూర్చి తపం బాచరింపనై యున్నాఁడు. పాశుపతమే సమకూడినయెడల నాతఁ డీకార్యమే కాక యేకార్యమైనఁ జక్కఁ జేయఁగలఁడు. కావలయు ననిన నీ వేఁగి యాతని మనస్థైర్యాదిసద్గుణంబులఁ బరికింప నగును.

ఇంద్రు—(వినయముతో) దేవరయాన శిరసావహించుచున్నాను. తమరన్నఁ దరువాత వేఱుగ నవసరము లేదు గాని బ్రాహ్మణరూపమునఁ బోయి యాతనికి శివోపాసనోపదేశముఁ జేసి రానా నతీయ వేఁడెదను.

వ్యాసు—అవశ్య మట్లే చేయుము.

(నేపథ్యమున)

చ. జలజవిభుండు తీక్ష్ణకర ♦ జాతము సూటిగ మీఁదఁ బర్వ నీ
డలు కడు నోర్వమిన్ దృఢకు ♦ టంబులక్రింద వనాటకోటితోఁ
గలసి భయంబు పో నిలుచుఁ ♦ గ్రాలినభక్తి నరుల్ ధరిత్రిఁ గో
ర్కులు సమకూఱ శంకరునిఁ ♦ గొల్తురు మధ్యదివంపు వేళలన్. 15

వ్యాసు—(ఆలకించి) సహస్రాక్షా! లోకాక్షుండు మింట నలంకరించె నని మధ్యాహ్నానుష్ఠానంబుల సూచించుచు వైతాళికుండు విన్నవించుచున్నాఁడు. ఇఁక నీసభఁ జాలింతమా?

ఇంద్రు—చిత్తము.

(యవనిక జాఱును.)

2 వ రంగము.

ప్రదేశము—అరణ్యము.

ప్రవేశము—ఇద్దఱు ఎఱుకులు.

ఒకఁడు—నాగా! మనకోటలో గుడిశేసుకున్న దొర్లనిసూసినదిమొదలు దయ్యాల్కిలాగు దండా లెడదామని తోస్తదేట్రా?

నాగఁడు—ఓరియీరా! ఆరెక్కడిదొర్లో గాని ఎప్పుడు గడ్డాల మునీస్సర్లతో గుమిగూడి యేదాలు రామాంథాలు పురాంధాలు సిదుముకుంటా ఉంటారాఁ!

వీరఁడు—ఆదొరల్ని కౌరవులతేఁడైన దురోదనుఁడు యీకానలోకి బోమన్నాడంటాఁ పాప మీరేమీ యెఱుగరుసుమా!

నాగ—పొమ్మన్లేదురా? జూదాలాడించి అంతాదోచ్చేసి పన్నెండేళ్లు వనోసం జెయ్యమన్నాడంటాఁ!

వీర—అవునాఁ. ఇంకా రచ్చలో నాయమ్మ దోవతమ్మగారిబట్ట లొలిసేసారంట. అప్పుడాయమ్మ కిట్టా! కిట్టా! యని రాగా లెడ్తే అచ్చయమై పోయినాయంట్రాబట్టలు!

నాగ—అమ్మ. ఆళ్ల బొడ్డుపొక్క. అయితే యీరాఆరూ! అప్పుడాబీస్మంతాతగా రూరుకున్నారంట్రా! మనబీమన్నా అజ్జన్నా ఏంగోపగించలేదంట్రా!

వీర—ఊరుకోకేమంటారు? దమ్మన్నగారూరుకుంటే!

నాగ—అప్పుడు నీవుంటే ఏం సేద్దువురా?

వీర—నానే వుంటేనా! ఊసతో ఆకన్నన్ని దుస్సానసయ్యని ఆగుడ్డెయ్యని ఆరి నందర్నీ ఒక్కదెబ్బతో కైకుక్కమనిపించనంటాఁ?

నాగ—దురోదనదొరగారు పెద్దమక్కలాగుంటదే యీగదుచ్చుకోని

నెత్తి మీఁదేత్తారంటే! మరేం సేత్తావు?
వీర—నావులిగోళ్లెట్టుకోని ఒల్లంతా గీరెయ్యనా?
నాగ—ఓరెజ్జిముండావ్వాడా! నీకుమంత్రాల్రావేం?
వీర—రాకేంరా. మొన్న మనసింత కాడ కాయలోక్కుత్తున్న బాపనో
ణ్ణి ఆలాగే ఉండేలాగ మంత్రిం గట్టేశాను గానంట్రా?
నాగ—ఔరా? అయితేం గాని యీబామ్మర్లు అందర్కి బోజనాలె
లాగరా? ఒక్కొక్కడు మళ్లి పిల్లి దాటలేనంతేసిపోగులాగు
తార్గందా?
వీర—ద్రోవతమ్మగారికి చూరేనారాణమూర్తి ఆయమ్మ పళ్లంటుకుంటే
పంచపాచ్చపరమాంధాలూ అయ్యేటట్టువారాలిచ్చినాడంట్రా!
నాగ—మనపెట్టలకి కూడా యిలాటి వొత్తే మాబాగుండున్నా!
వీర—ఓరియెజ్జిముండోడా! మన కీజల్మంలో లేదురా!
నాగ—దానికేం గాని యీరా? రోమాలముని అంతబాగా కతల్సె
ప్తాదురా!
వీర—సెప్పడేంట్రా? ఆయన సెప్పతుంటే కత అక్కడ జర్గతావున్న
ట్టే ఉంటదిరా!
నాగ—అవున్గాని యీరా? అజ్జన్నగా రెప్పుడైన నీతో మాట్లాడా
రంట్రా?
వీర—మాట్లాడకేంరా. సత్తురుసిరా! మారాజు! ఓపాలి వ్రూకే నన్ను
ఆరిభానం తెమ్మన్నారు. ఓరి బాబు నచ్చానా మోయడానికి
దాన్తల్సిగ్గాయ్య! తాడిశెట్టంత బరువుందిరా! బానాలెలాయే
త్తారో గాని.
నాగ—ఆరు దేముళ్లురా? లేకపోతే బకన్న, కిమీరన్న, ఊరంతా మె

లా వచ్చా - రీరి సేతులో! (అటు నిటుఁ జూచి) ఓరిబాబ దేం ట్రో! ఆయేపంత గడ్బిడ అవుతావుంది! దెబ్బలాడ్తున్నారా ఏటి?

వీర—లేదురా. బామ్మర్లు బోచ్చేంతున్నారు గమోలు! గోవిందా అంటున్నారు.

నాగ—తింటా తింటా ఎందుకురాఅరటం! తిన్నకూడు అరగడానా ఏటి?

వీర—కాదురా? బోంచేత్తూ దేముణ్ని తలత్తున్నారురాభామ్మర్లు.

నాగ—మనం కల్లు దాగ్దారి రారాపోదాం.

వీర—పద మత్తి.

(నిష్క్రమింతురు.)

3 వ రంగము.

ప్రదేశము—ఆయరణ్యములోనే యొకపర్ణశాల.

ప్రవేశము—అర్జునద్రౌపదులు.

అర్జు—దేవీ! అంతవఱకు మే మెఱుఁగమా? ఇప్పుడు చింతించిన నేమి లాభము?

ద్రౌప—(విచారముతో) నాథా! ఆర్య లెఱిఁగియుఁ దమప్రియాభార్య నిట్లు పరిభవక్లేశపాశములఁ బెనవేసి గాసిఁ బెట్టనగునా?

అర్జు—బేలా! ఏల నీలీల శూలములఁ బోలు మాటల మమ్ము వ్యథపెట్టెదవు? అన్నియు నెఱిఁగిన నీ విట్లనఁ దగునా?

గీ. ఎఱిఁగియో యెఱుంగకో మను • జేంద్రుఁ డవుడు
జూద మాడంగ సమకట్టె • మేదినిఁ జతు

రంగములతోడ నోడె నీ ♦ కతులపరిభ
వంబుఁ గల్గెఁ దుదకు వన ♦ వాస మయ్యె. 16

గీ. కాన నిప్పు డెవ్వరి నన్నఁ ♦ గార్య మేమి?
పదియు రెండేఁడులును వన ♦ వాసయోగ
మిపుడు కుడువక తీఱునే ♦ యింతిమనకు?

ద్రౌప— మొదటినుండియు నీయోర్పె ♦ ముప్పు దెచ్చెఁ. 17
ఎన్నఁడైన మనదుఃఖము లిఁకఁ దీఱునా?

అర్జు— గీ. పదియుమూఁడేఁడులును గడు ♦ వకయె పోవు
పరమశత్రులతో వారిఁ జం ♦ పకయె పోము
పరిభవక్లేశములను బా ♦ పకయె పోము
ఓపికను బూని యుండుమో ♦ యుత్పలాక్షి! 18

ద్రౌప— గీ. అన్నియును జూడ మనతప్పు ♦ లనియుఁ గాదు
వననివాసంబు సలుపరా ♦ దనియుఁ గాదు
ఘనబలాఢ్యులు మీరు గా ♦ రనియుఁ గాదు
ఇవి తమకు నచ్చలే దని ♦ యేడ్చుచుంటి. 19

అర్జు—(చిఱునవ్వుతో) వెఱ్ఱిదేవీ! మాకు నచ్చలే దనుట మిగుల నవ్వుఁ బుట్టించుచున్నది.

గీ. అగ్నిసాక్షిగఁ బెండ్లాడి ♦ నట్టిభార్య
నొరులు పరిభవింపఁగఁ బతి ♦ యోర్వఁగలఁడె?
పశువాతాన నొకతట్టు ♦ బాధనొందఁ
దక్కుభాగంబు సౌఖ్య మం ♦ దంగఁగలదె?

మాకు నచ్చకయే పోయినయెడల నాప్రతిజ్ఞ లెందులకు? ఆసభలో నాయార్భాటంబు లేల? అదియుఁ గాక కుసుమపేశల

మైన దేహ మిట్టి యిక్కటుల నొందుచుండ నేమానవునకుం గనికరము పుట్టదు? మామనములుమాత్రము సంతోషాంబోనిధి నోలలాడుచున్న వనుకొనుచుంటివా? (విచారముతో)

సీ॥ మముఁబోలు నరపాల ◆ మణు లోలగము గ్రాలఁ
జాలదీనత భూష ◆ ణాల నూడ్చి
చెలువార పరివార ◆ ములు కేరుచుహసింప
మొగమువంచుక యెంతొ ◆ వగపుఁజెంది
మునులెంతొ దమస్వాంత ◆ ములఁ జింత గన నింతి
వంతఁబడుపరిభ ◆ వంబుఁ జూచి
మనసత్యమును నిష్ఠ ◆ యును వ్యత్యయము గాంచు
నంచు నేమియుఁ జేయ ◆ తప్పుచుండి
తుదకు మాప్రతినలు నోటి ◆ తుంపర లయి
వనములోఁ గడగం డ్లయో! ◆ పడుచు నుంటి
మంచు వేమాఱు లేడ్చుచు ◆ వంచినమొగ
మించుకైన నెత్తక యుంటి ◆ మింతి! మేము. 21

ద్రౌప—(తనలో) పౌరుష మెక్కించుటకై యనినమాట తుదకు విచారముఁ గలుగఁజేయుచున్నది. చాలు నీపంథ! (ప్రకాశముగా) నాథా! ఏమి యనుకొనిన నేమి లాభము? సుతులను బంధువులనుఁ బ్రాణసమ యగుమాయత్త కుంతీదేవిని విడువవలసివచ్చెఁ గదా యని విలపించుచుంటిని. జగద్రక్షకుం డగుప పుండరీకాక్షునికటాక్ష మక్షయమాటచే మన కేకొఱంతయు రానేరదు. ఎప్పటికైన నీవనవాసక్లేశము తీఱకపో దని యార్యులే సెలవిచ్చితిరి.

అర్జు—(విచారముతో) ప్రియసీ! ఎన్నఁటికైన నీయిడుముఁ గడువఁ

గలమా?

సీ॥ ఏనాఁడు నీగాఢ ♦ మైనకానలు వీడి
వీడుఁ జేరి సుతులఁ ♦ జూడఁగలమొ?
యేరోజు వరిరాజి ♦ ఘోరాజి నసిరాజ
ములఁ జెండి ముదముతో ♦ నలరఁగలమొ?
యేప్రొద్దు మముదిద్దు ♦ మాపెద్దలనుఁ జేరి
కాఁగలించుకొని సా ♦ కంగఁగలమొ?
యేవేళ మముఁ గేల ♦ నిడి బాల్యమునఁ బెంచు
కుంతీసతినిఁ జేరి ♦ కొలువఁగలమొ?
మాప్రతిజ్ఞల నన్నిటి ♦ మఱచిపోక
యొక్కొకటిఁ దీర్చినీవంత ♦ లుడుగఁజేసి
నేల యంతయు ధర్మభూ ♦ పాలుఁ జేల
గాంచి యెప్పుడు మనము సు ♦ ఖించఁగలమొ. 22

ప్రేయసీ! నిత్యసత్యవ్రతదీక్షాధురీణుం డగుధర్మస్వరూపుఁ డొకండును బకజరాసంధాదిదుష్టరాక్షసశిక్షాదక్షు భీమబలుం డొక్కఁడును తీక్ష్ణేక్షణమాత్రసంక్షుభితవైరిక్షితిపతివక్షోనిర్భేదకకలగుతక్కినవారును పరమనిర్భాగ్యులై దురంతసంతాపభూయిష్ఠకాంతారంబులఁ గుందవలసెఁగదా! హా! హాతివిధీ! నిన్నే మందును! మందయానా! ముకుందచరణారవిందమరందతుందిలేందిందిరులమగు మనకే శుభం బొనఁగూడ కున్న నిఁక నే మందును?

ద్రౌ.—నాథా! శుభకార్యమునకై పోవుచు నీయమంగళము లేఁ కావున మన కెప్పుడు నాశ్రీకృష్ణుఁడును భక్తవశంకరుం డగుశంకరుంఁడును దక్క నేరును దిక్కులేరు. విచారముమాని ధైర్య

మవలంబింప వేఁడెద.

అర్జు—(ధైర్యముతో) దేవి! యీవిచారములు నీయూరడింపులతో నేమి? యిఁక నాప్రతిన వినుమా?

శా. గాండీవాఖ్యధనుర్గుణాఘనగుణ ♦ క్వాణాతిఘోషంబు బ్ర
హ్మాండోద్యద్భ్రమఁ గల్గఁజేయఁగ నిశా ♦ తాజిహ్మగవ్రాతముల్
జండారాతిచమూపతీంద్రరుధిర ♦ స్రావంబుఁ ద్రావింతు మా
ర్తాండస్ఫీతతతుల్ గతుల్ విడిచినన్ ♦ దథ్యంబుగా నమ్ముమీ. 23

మఱియు నోదేవి!

ఉ. కౌరవులింక నాదువిశి ♦ ఖంబులఁ జచ్చిరటంచు నమ్ము; మిం
కోరమణీమణీ! మనసు ♦ నూరకె చింతలముంపఁబోకు బల్
సారములైనదివ్యశర ♦ సంపదకై శివు వేఁడ ఘోరనీ
హారశిలోచ్చయాటవికి ♦ వ్యాసుఁడు పొమ్మనె నన్నుఁ గూర్మితోన్.

కావున నీమందస్మితసుధాసారంబున నామనస్సునకు సంతసం బొనఁగూర్చి నన్నిక్కార్యమునకై పంపుము.

ద్రౌప—(సంతోషముతో) సాక్షాత్పరమేశ్వరుఁ బోలినకృష్ణద్వైపాయనుఁడును కేవలధర్మస్వరూపు లగుమీయన్నగారును మీకాజ్ఞ నిడ నేనందులకు సమ్మతింపక ముఖము ముడుతునా? మీబావ యగు శ్రీకృష్ణుఁడు రుక్మిణిఁ దేఁబోయి పరిపూర్ణమనోరథుఁడయినట్లు మీరును లబ్ధదివ్యాస్త్రులరై శీఘ్రముగ నాకత్యంతానందముఁ గూర్తురుగాక!

గీ. అమృతభాండంబుఁ దేఁబోయి ♦ నట్టిఖగవ
రుంనుమాడ్కి సంజీవిభూ ♦ ధరముఁ దెచ్చు
నాంజనేయుకైవడి నీవు ♦ నస్త్రతతుల
బడసి ముముఁజూడఁ జనుఁగాక ♦ పార్థివేంద్ర! 24

నాథా! ఆర్యు లీదీనురాలిమాట మఱచిపోక శంకరకరుణాసం
పాదితదివ్యశరవరులై దేవేంద్రపుత్రు లగుటం దత్సమానవిభ
వులై రయంబ రా వేఁడుదాన.

అర్జు—ప్రేయసీ! ఏమిటి కిట్టు లాడెదవు?

చ. హిమకరుఁ డెప్పుడైనను స హించునె మించినచంద్రికావియో
గమును? నరుండు చాయ విడఁ గల్గునె? మాయను బ్రహ్మ వీడునే?
ద్యుమణి సరోజిని న్విడిచి యుండఁగనేర్చునె? యట్లె నిన్ను నే
నిముసమువీడియుండఁగల నే? చెలి! నిన్మఱవంగ నేర్తునే. 25

ద్రౌప—నాథా! చిరవియోగమునకుఁ జోటియ్యక యే యచిరకాలం
బుననే పునర్దర్శన మిచ్చెదరుగాక! లేనిచో నీతనువు నిలువఁ
జాలదునుఁడీ.

అర్జు—కాంతా! యక్కాలాంతరంబున నుమాకాంతు నారాధించుట
యైనతోడనే రాక రాకఁబోని నీనగుమొగముజిగి యగపడక ప
డుకుడెందముతో నందందుఁగొందల మందుదునా? శీఘ్రంబ
రాఁబ్రియత్నింతును. వ్యాసమహామహుం డుంచినశుభము
హూర్తము సమీపించినది. నేనేగెద. (కౌఁగలించి) ప్రేయసీ!
యీయాలింగనము సంగజుపంపున నీకుఁ గానుక నొసంగితి.
ఇదియే నిన్ను నన్ను మఱవకుండఁ జేయుఁగాత.

(నిష్క్రమింతురు.)

ప్రథమాంకము.

SREE VEMANA ANDHRA BHASHA NILAYAM * HYDERABAD-DN.

ఓం

శుభమస్తు.

పాశుపతార్జునము.

ద్వితీయాంకము.

1 వ రంగము.

ప్రదేశము—హిమవన్నగప్రాంతము.

ప్రవేశము—అర్జునుఁడు సర్వాయుధోపేతుఁడై.

అర్జునుఁడు—(ప్రవేశించుచు)

లయగ్రాహి.

చెల్లరె కనుంగొనఁగ ♦ నుల్లమును నీయటవి
దల్లడిలఁ జేయుచును ♦ నెల్లెడల నుండెన్
బల్లవము లగ్రముల ♦ మొల్లముగఁ గుల్కుచును
నల్లశివజూటమనఁ ♦ జెల్లుచు వెలింగెన్
బెల్లుగనుఁ జీకటికి ♦ నిల్లువలె వృక్షముల
నల్లుకొన శాఖలను ♦ మల్లడిగఁ బర్వెన్
మల్లులును నిందుఁ జనఁ ♦ గల్ల యని చెప్పనటు
లల్ల నవె జంతువులు ♦ నుల్లసిలి యార్చెన్. 1

ఆహా! యీకాంతారం బెంతభీకరంబుగ నున్నది! అవిగో!

క్రూరమృగంబులు బలము గలవగుటచే నీచజంతుమృగంబుల నొక్కుమ్మొగిఁ దఱుముకొనిపోయి యనేకవిధంబుల వేధించుచున్నవి. వహ్వా! ఆదెబ్బలులు మున్నగునవి నన్నెంతయుఁ జూడఁ బురికొల్పుచున్నవి. ఈవనం బెంతజంతుసంకీర్ణంబై సంతసం బిచ్చుచున్నది!!!

సీ॥ మత్తద్విరదకుంభ ◆ మాంసానురక్తరూ
క్షేక్షణాస్యములుహ ◆ ర్యక్షతతులు
హరిణక్షతజసక్త ◆ హాళహాళాధావద
త్యాగ్రహోగ్రజ్వల ◆ ద్వ్యాఘ్రకులము
సకుటన్నటద్ఘోణి ◆ సమ్యక్షనఘ్ఘోణ
ఘుర్ఘురనిర్ఘోష ◆ కోలసమితి
మధుకరప్రోక్షిప్త ◆ మధుసుధాస్రవహార
దిచ్ఛావిహారక ◆ ఋక్షబృంద
గీ॥ ఖింకనితరేతరాగ్రహ ◆ ప్రేక్షణప్ర
నరదతిశితవిషాణప్ర ◆ హారదఖండ
ఘోరవాహద్విషద్వార ◆ మేరికైనఁ
జేటిమూడంగ రాకుండ ◆ మీఱుమేర॥ 2

(కొంచెము ముందునకు నడచి చూచి) అరరే! ఆపులి కురంగమును కంఠమునఁ గోఱలు గ్రుచ్చి పట్టికొని యవలీల నాఖారంబు దాఁటుచున్నది. ఛీఛీ! యాపంది దెబ్బఁదిని పాఱిపోవుచున్నది! భళిరే! యాయెనుపోతువ్యాఘ్రమునుఁగొట్టుటకే కాఁబోలు గడువేగముగాఁ గొమ్ముల వంచికొని మీఁదికిఁ బరువెత్తుచున్నది. అయ్యారే! దెబ్బఁ దినియుఁగూడ నూరక నె

అది నోటనుంటచేఁబోలు నేమియుఁ జేయక పాఱిపోవుచున్నది. చిత్రము! చిత్రము! ఆమర్కట మొనుపోతుపై నెక్కి యెన్ని విధములఁ దప్పఁగొన నియ్యక వదలక పై నాడుచున్నది. (కొంచెమూరకొని) ఏది యెట్టులైనఁ బొట్టకుఁ గావలసినది తిని స్వేచ్ఛావిహారము లైనయీమృగంబులకన్న నేరినో కొలిచి స్వతంత్రదూరులై పలుబాములఁబడెడి నరు లేవిషయమున నధికులో తెలియరాకున్నది. ఎందులోను గారు కాని యొకవిషయములో నధికు లని చెప్పవచ్చును.

గీ॥ నోరులేనట్టిజంతువు ♦ లేరినైన
స్తుతులఁ జేయుచుఁ గొంపలఁ ♦ ద్రోయలేవు
నరు లటులగాక యొకరికొ ♦ క్కరికిజగడ
ములను బెట్టి కొంపలఁ దీయ ♦ గలరు పెక్కు॥ 3

జ్ఞానవిషయములో గొప్ప యనుటకు నుంతయు నాధార మిప్పటికాలములోఁ గానరాదు. ఒకవేళ నధికుల మనినను మాయావిషయికజ్ఞానమందే కాని యిఁక నెందులోను గాదు. (కొంతవడికూరకొని) ఆహా! యిదియే హిమవన్నగ మని తోఁచెడి. సందేహమేమి?

గీ॥ భరతఖండమునకుఁ గట్టఁ ♦ బడనికోట
యోషధీవిశేషములకు ♦ నునికిపట్టు
సకలజంతుసంతతికిని ♦ జన్మభూమి
ఋషివతంసుల కిల్లిదె ♦ హిమవదగము॥ 4

ఆహా! మంచుచఱియలుసూర్యరశ్మిచే నిక్కముగా రజితపర్వతమును ధిక్కరించుచుఁ దమకాంతుల వెదచల్లుచు మిఱుమిట్లు

గొలుపుచున్నవి. భళారే! కళాపూర్ణుఁ డగుసుధాకరుఁడు శంకరునారాధించుటకై యీనగం బధివసించెనో యనునట్లు భూధరం బంతయు మంచుగడ్డలచే నెంతయు రమణీయమై యున్నది. ఇందలిసెలయేఱులును నగమునగము కరఁగిన నీహారశిలాశకలములతోడ నే పాఱుచున్నవి. ఇట్టిచల్లనిప్రదేశము గనుక నే మహామహులగు ఋషీశు లందఱు నిందె చల్లగ నిల్లు గట్టుకొని యుల్లసిల్లిరి.

గీ॥ ఎందఱో మహామహు లగు ◈ ఋషివతంసు
లిచ్చటనె తపములఁ జేసి ◈ యిచ్చ ముక్తిఁ
గనిరఁటయిఁక దీనిమహాత్మ్య ◈ము నుడువంగ
వశమె వేయిముఖంబుల ◈ వానికైన॥ 5

(కొంచెము దూరము నడచి యబ్బురముతో) ఆహా! యిదేమి? ఈమృగంబు లతిక్రూరంబులయ్యుఁ దమసహజదుస్స్వభావముల విడిచి యన్యోన్యమైత్రిం బొంది కడు వింతఁ గొలుపుచున్నవి.

॥ అరరే! వ్యాఘ్రము లుగ్రభావమును సం◈హారంబుగావించి కొం
చరులౌ లేఁడులతోడ మైత్రిఁ గని యా◈ప్యాయంబుగా నాకెడిన్
వరకంఠీరవ మాకరీంద్రమునకున్ ◈ బద్ధారియైయుండియున్
విరళంబౌ సెలగాట లాడుచుఁగడున్ ◈ వింతౌనటు ల్కాన్పడున్॥ 6

ఈమృగంబులసొంపు కడు నింపుగా నున్నది. ఏమహాత్ముని తపఃప్రభావమున నిట్లుండెనో తెలియరాకున్నది కాని యీప్రదేశము, మున్యాశ్రమ మని చెప్పక తప్పదు. అచ్చటచ్చటఁ బర్ణకుటీరములును నందుపై సన్ననిధూమరేఖలును నిచ్చోటఁ దడి

బట్టలఁ బట్టుకేగిననీటిజాడలును జూడ నిందుఁ దప్పక ఋషులున్నా రని తోఁచెడి. (మఱి కొంచెము నడచి) అయ్యారే! యీనెలవు బహుఫలపుష్పశోభితంబై సాత్త్వికప్రధానమృగసంకులంబై చిత్తైకాగ్రతదాయకస్థలంబై యున్నయది. నాకు నిచ్చోటే యీశ్వరధ్యానైకచిత్తుఁడ నౌటకు యోగ్యం బని తోఁచెడి.

గీ॥ పెక్కుతాపసు లిచ్చట ♦ నొక్కుమొగిని
ముక్తిఁ గనిరి గాన నిదియె ♦ యుక్త మనుచు
దోఁచె నిపుడు నామదికి న ♦ తులమనీషి
వాసదేశము ఘనతను ♦ బడయుఁ గాదె॥ 7

(పరికించి) అదిగో! యెవఁడో మహామహుఁడగు వాచంయమీంద్రుఁ డరుదెంచుచున్నాఁడు. వాని నడిగి దీనిప్రభావముఁ గనుఁగొనెదఁగాక.

(ఇంద్రుఁడు ఋషివేషంబునఁ బ్రవేశించును.)

ఇంద్రు—(తనలో) సర్వబృందారకులకును రాజనగు నాకుఁ బుత్రుఁడను మాట బూటకము సేయక యీతనిమొగమే సర్వసుగుణఖని యని చెప్పుచున్నది. ఆహా! వీనియస్త్రసంపాదనోత్సుకత యెంతయుఁ గొనియాడఁదగి యున్నది. ఇంక నీతనిమనస్థైర్య మెంతయో కన నగు. నే నితనివికటముగా నిరుత్సాహుఁ జేసి మరల్పఁ బ్రయత్నింతుఁగాక. (సమీపించును.)

అర్జు—మహానుభావు లగుమునీంద్రులకు నమస్కరించుచున్నాఁడ.

(నమస్కరించును.)

ఇంద్రు—వత్సా! సుఖజీవివి కమ్ము.

ద్వితీయాంకము.

అర్జు—దేవా! యీప్రదేశ మెవరిదై యుండునో?

ఇంద్రు—వత్సా! యిది తాపసాశ్రమము. ఇందు వేటకై వచ్చితివా?

అర్జు—

చ॥ అతులితబుద్ధి నీచమృగ • యార్థము కానకు రాఁగ లేదు పా
ర్వతివిభుఁడైనయల్లశివు • పాదకుశేశయయుగ్మమందు నా
మతిమధుపంబుఁ జొన్పి యన • మానదయామకరంద మొంది సం
తతపరిపూర్ణసంతసము • నన్ జెలఁగన్ జనుదెంచితిన్ మునీ! 8

ఇంద్రు—(వికటముగా నవ్వి) సెభాష్! నీచరిత్ర మతివిచిత్రముగా న్నదే? వేటకై తగినవేషధారివై విశ్వేశ్వరు వేఁడుటకు వచ్చి తి నంటివి. అట్లయిన నీబాణ మెందులకు నీకవచమేల? ఆవ చ్చినదేవునిఁ జావఁగొట్టెదవా యేమి?

అర్జు—హరిహరి! (చెవులుమూసికొని) పాపము శమించుఁగాక. స్వామీ! క్షత్రియుఁడ నౌటచే నట్టివేషము దాల్చితిఁ గాని మీ రనినంతపనిఁ జేయ నాతరమా?

ఇంద్రు—ఓహో! క్షత్రియుఁడవా నీవు? అట్లైన విశ్వామిత్రుఁడ వౌ దువు కాఁబోలు!

అర్జు—విశ్వామిత్రుఁడ నౌటకు నాకట్టి మహత్త్వ మెక్కడ స్వామీ?

ఇంద్రు—విశ్వమున కమిత్రుఁడవు కానప్పు డీబాణంబు లేల విల్లేల?

అర్జు—బాణవిషయమై నాతపముకాన నీబాణములును గైకొంటి నిం దుఁ దప్పే మున్నది?

ఇంద్రు—సరిసరి. బాణవిషయమై తపమేమి? నిర్దయఁ గోరినకుంభకర్ణు ని పగిది నేదియేనిఁ గోరఁదలంచితివా యేమి?

అర్జు—స్వామీ! యధిక్షేపింపకుఁడు. శరసంపాదనకై తపస్సాచరింప

రాదా?

ఇంద్రు—ఓహో! ధనసంపాదనకై పుణ్యక్షేత్రముఁ జేరునట్లు శరసంపాదనకై తపం బాచరింతువా? చాలుఁజాలు! తప మిట్లైహికసుఖంబులకు వినియోగింప నగునా?

అర్జు—ఈశ్వరధ్యానమైహికాముష్మికోభయఫలప్రదం బౌనపుడు నా యుద్యమం బేల సదుద్యమము గాదు?

ఇంద్రు-కేవలతుచ్ఛైహికేచ్ఛాదుర్గంధుండవైన నీకట్టిది సిద్ధించుటెట్లు?

అర్జు—స్వామీ! శరసంపాదనానంతరము శత్రువుల నిర్జించి దుర్జయంబైన రాజ్యం బధిష్ఠించుట సుక్షత్రియుల ధర్మంబని స్మృతులో క్కాణయొగి నఱచుట లేదా! అట్టిచోఁ దుచ్ఛైహికేచ్ఛ యెట్లగు?

ఇంద్రు—ఓహో! శరసంపాదనయే గాక జీవహింసాగ్రగణ్యం బైన యుద్ధం బొనరించి నరబీజంబుల నిర్మూలింప నుంటివా? చాలుఁ జాలు. నీ కిది సమంజసం బని యెవరు చెప్పిరి. జీవహింసాపరాయణు లగుమీరాజుల వృత్తము లెప్ప డిట్టులే!!

గీ॥ రణము లోకనితో నొకరుఁ డూ ♦ రక యె నలుప
జనుల హింసించి ధనమును ♦ సంగ్రహించి
మూలమూలల నుండిన ♦ మూఢనరుల
రాఁగఁ బంచి చంపెడిధరా ♦ రమణు లెవరు? 9

అట్టినీకు జగచ్ఛంకరుం డగుశంకరుండు కటికవానికిఁ గఱకుఁగత్తినిబహూమతిఁ జేయురీతి శరము లిచ్చునా? కల్ల! కల్ల! పో పొమ్ము! ఊరక శ్రమపడక యథావిధి నింటి కనుగమింపుము. పలువుర బాధించి బ్రతుకునీ వేడ భక్తముముక్షుహృదయారవిందభృంగుం డగుగంగాధరుం డేడ? పోపొమ్ము.

అర్జు—మునిజనాగ్రణి ! దుష్టశిక్షణ మవశ్యకర్తవ్య మని మీబోఁటిపెద్దలవలననే విని యట్టికార్యమున కొనఁగూడఁదగిన యస్త్రములఁ గోర నున్ననన్ను దుష్టజనశిక్షాదక్షుండగు నిటలాక్షుఁ డేల కటాక్షింపఁడో క్షమించి తెలియఁజేయ వేఁడెద.

ఇంద్రు—నీవు శిక్షింపఁదగిన దుష్టజను లెవ్వరో ముందు నుడువుము. తరువాతఁ జూచెదము.

అర్జు—ఎవరినో యన నేల? మమ్ము సకలపరిభవక్లేశముల ముంచి నిండుకొలువున మావనితవలువ లొలిచినదాయాదులే ముందు శిక్షార్హులు.

ఇంద్రు—దాయాదులకొంప ముంచుటకే యుంటివా? నాయనా! పాపము వార లేమి యొనర్చిరి! క్రొవ్వి జూదమాడి యంతయుఁ గోలుపోయి తుదకు వనవాసులై మీరలే తెచ్చుకొనినదాని వారిమీఁద నేల పడవైచెదవు? పోని మొద్దియో యొకటి జరిగినది. మీభార్యను బరిభవించుచుండినప్పు డీక్షాత్రమెక్కడకుఁ బోయినది? ఇట్టియధర్మాచరణపరాయణులగు పిఱికిపందలకు నాశూరుడగు శూలపాణి కరుణించి యస్త్రముల నిచ్చునా? ఈయడియాసల మానుకొనుము. చనుము.

అర్జు—క్షమింపవేఁడెదను.

గీ॥ ద్యూతములు పాతకము లయ్యు • నుర్వి ధర్మ
విదులు రాజులు పిల్వ రా • వీలు లేద
టంచు నుడువ రా దని వచి • యించి రటుల
వనితఁ బ్రోవఁగ సత్యంబు • వదలి పోదె? 10

ఎట్టియిక్కట్టులఁబడియైనను సత్యపాలనమే మాపనిగాన నట్లు చేసితిమి.

ఇంద్రు—(తనలో) ఆహా! వాక్శుద్ధి యియ్యెడ నెంతయుఁ గొనియాడఁ దగి యున్నది. దీనికిఁ దోడు సమయస్ఫూర్తియు నుండె నింక వీనిమనస్థైర్యమునకుఁ గొఱంత యేల కల్గును. అయిన నిట్లని యెదఁగాక. (ప్రకాశముగా) యేది యెట్లైనను నీకు శివుఁడు సాక్షాత్కరించి నీకోరినవరంబు లీవలెఁగదా! ముక్కుమూసి కొనునంతమాత్రమునఁ దప మగునా? ఒకవేళ నట్టిది నీవు ప్రారంభించినను ఏయింద్రుఁడో వచ్చి నిన్నుఁ జేయనిచ్చునా?

అర్జు—స్వామీ! ఇంద్రుఁ డేల వచ్చును? అదియుఁగాక తండ్రి యగు నతఁడు నన్నే భంగపఱచునా? పిల్లలఁ దినుట కతఁడు పెద్దపులియా? పుత్రమోహంబును సహితము వీడుటకు నే నతనిపదవిఁ గోరితినా?

ఇంద్రు—(తనలో) ఇఁక నేఁ దడయఁజాల (యథారూపమునుఁబొంది) (ప్రకాశముగా)

గీ॥ నాకుమార! రార! సరగ ♦ నాదుసూన
రార! బిగికౌఁగలియ్యవ ♦ దేర? నాదు
పదవిఁ గోరిన నే నీయ ♦ భయముఁ జెంద
నేర? నాకంబు నీదియం ♦ చరయఁగదర! 11

(అనికౌఁగలించుకొనును.)

అర్జు—సర్వసుపర్వప్రభువులు నాతండ్రులు నగుదేవరకు సూనుఁడు వినయపూర్వకసాష్టాంగనమస్కార మాచరించుచున్నాఁడు.

(అట్లుచేయును.)

ఇంద్రు—లేలెమ్ము! వత్సా! (లేవఁదీసి) నీమనస్థైర్య మరయఁగోరి యింతవఱకుఁ దెచ్చితిని. నీపాశుపతాస్త్రసంపాదనోత్సుకత వినియే యిటువచ్చితి. ఇదియే యర్హమైనప్రదేశము. శివోపాస

నోపదేశక్రీడం బంతయుఁ జెప్పెద ర మ్మీనదీతీరమునఁ గృత
స్నానులమై యథార్హకృత్యముల నిర్వర్తింతము.

అర్జు—చిత్తము. వారుగో! మునిబాలురు కొందఱు నదీతీరంబునకై
పోవుచున్నారు.

(నిష్క్రమింతురు.)

2 వ రంగము.

ప్రదేశము—ఆయరణ్యమే.

ప్రవేశము—ఒకమునిబాలుఁడు కెవ్వుమని నవ్వుచు.

మునిబాలుఁడు—(పెద్దగొంతుతో) చిత్రము. చిత్రము. అతిచిత్రము! హాహాహాహా! (పెద్దపెట్టుననవ్వి) వహ్వా! యిది యెప్పుడును నా తాతముత్తాలతాతలైనఁ జూచి యెఱుఁగరు. (చిఱుగంతులు వైచుచు) చంకదుడ్డు! చంకదుడ్డు! వహ్వా! (మఱల మఱల నవ్వుచు) అన్నయ్యా! అన్నయ్యా! చంకదుడ్డు! చంకదుడ్డు! (అనిపిలువఁగానింకొకమునిబాలుఁడు ప్రవేశించును.)

2 వ బా—తమ్ముఁడా! ఏల యీలీల వెఱ్ఱివానివలె నఱచుచుంటివి? చంకదుడ్డేమిటి నీమొగము? మనగురువుగారింట లేరనియా యీయాటలు?

1 వ బా—అన్నయ్యా! నవ్వు! నవ్వు! నవ్వవేమి? చంకదుడ్డుసామి దండము. చంకదుడ్డుసామీ! దండము. (అని పొట్ట పగులున ట్లు నవ్వును.)

2 వ బా—తమ్ముఁడా! నవ్వుమని నన్నుఁ బ్రేరేపించెద వేటికి? నవ్వా రక వచ్చునా? అదియుంగాక నీకావెఱ్ఱినవ్వునకుఁ గారణమేమి!

1 వ బా—ఓరి వెఱ్ఱియన్నయ్యా! యీసంగతి వినలేదా! చంకదుడ్డు సామీదండముమునీశ్వరుఁడు వచ్చినాఁడురా! నీవు చూడనే లేదా యేమిటి? అతనిప్రభావమే కాదా యిటుల వెలుఁగుచున్నది? మనగురువుగారు మొదలగుగడ్డాలమును లంద ఱే వెండికొండకో పరువు లెత్తి రని వింటివా?

2 వ బా—(యించుక నవ్వి) ఓరి పెంకిదిప్పకాయా! ఆయర్జునినా యక్షేపించుచుంటివి! నీతెలివి కాలినట్లే యున్నది. వాఁడు సామాన్యుఁడు కాఁడుసుమా?

1 వ బా—అతఁ డెంతటివాఁడో నే నెఱుంగుదు? చంకదుడ్డుఁ బెట్టుకొని సామీ దండ మని జపముఁజేయు బూఁడిదబుస్సన్న.

2 వ బా—వెఱ్ఱివాఁడా! యిట్టియపార్థములఁ బల్కితివా యెవరిచేతనో యొకరిచేత దెబ్బలు తప్పక తినెదవు నోరు మూసికొనుము.

1 వ బా—దెబ్బలు నేను దినను కాని యాదొంగముని యాదేవునిచేతను నీవు నాచేతను దిందురు. పెద్దవాఁడవై యుండియు శబ్దమంజరిఁ జదువుచుంటివికదా యని యన్న యనిపిలిచినందులకా యీగర్వము?

వ బా—నేను శబ్దమంజరి చదువుచుంటి నని ధిక్కరించితివా? నీవేమి తగులవేసితివి? పండ్రెండుసంవత్సరములనుండి బాలరామాయణము ప్రథమశ్లోకమే కాదా! సిగ్గు లేక యిట్లె పేలకు. నోరు మూయించెదను.

1 వ బా—ఓహో! పిలక పైకి దిరుగుచున్నటు లున్నది. చెంప నర్ధచంద్రాకారముచే శుద్ధిఁజేయవలెనా యేమి?

2 వ బా—ఓరి బ్రహ్మచారీ! నీపేరూరక పోనిచ్చుకొంటివికావే?

1 వ బా—ఆహాహా! గురివింద తనముడ్డిక్రిందినలుపెఱుఁగదఁట! నీవు

గడ్డాలు మీసాలు నెరసిన బ్రహ్మచారివే! అయిన నీవు ముసలి పండు క్రోతివి కాబోలు.

2 వ బా.—మనగురువుగారు రానిమ్ము నీపని పట్టించెదను.

1 వ బా.—ఎప్పుడు నాపని పట్టె నీపని మట్టె గురువుగారు రానిమ్ము నేనుఁ జెప్పెదను.

2 వ బా.—నీ దిప్పుడు చెప్పు! నాది యేలాగు పప్పె!

1 వ బా.—అమ్మ నీబుద్ధికాల! యేలాగైనఁ బప్పులో నడుగు వేయుచుందువు. మా పెద్దన్నయ్యవు నే నెఱుఁగనా? యీబుద్ధి యంతయు నీతలలో లేదు. నిన్నుఁ జేసిన మట్టిలో నున్నది. అబ్బ నీ చాకచక్యము! శబ్దమంజరిలో శ్లోకములు నీవే పెట్టవలెను.

2 వ బా.—నీకొఱకు శ్లోకములు పెడుదును గాని గురువు రెక్కడ కేగిరి?

1 వ బా.—మన దొంగముని ప్రభావ మంతయు నీనగముఁ జుట్టిముట్టి సహింపలేక మనవార లెవ్వరితోడనో మొఱ్ఱపెట్టుటకుఁ బాఱి పోయిరి.

2 వ బా.—ఈశ్వరునొద్దకే పోయియుందురు.

1 వ బా.—అమ్మ! నీబుద్ధి కంతము లేదుసుమా. కాకి యొక్కటే నీతో సరిపోల్పఁబడఁదగినది.

2 వ బా.—నీబుద్ధి కేమిలెమ్ము. మంచి వెలుఁగుబంటిబుద్ధి.

1 వ బా.—మనబుద్ధులు రెండు కొంచెమించుమించుగా కుక్కబుద్ధులే! చాలు దెబ్బలాటలు గట్టిపెట్టుమిఁక.

(అంతనేపథ్యమున) కోహో! హూంత్! యేమెయ్యారా! చూచెదవేటికి? (అనిమఱలమఱలవినఁబడును.)

1 వ బా.—(చూచి) ఓరియన్నయ్యా! వారెక్కడి యోఱుకులో చూ

డుచూడు! వారియాకారము.

సీ॥ జుంజురువెండ్రుకల్ ♦ చూపనేని వ్రేలి
నల్లజాతిని బోలు ♦ నల్లని మెయి
బుగ్గమీసంబులు ♦ పొడుగైనయొడలును
నాపాదశిరమును ♦ నలరుబొచ్చు
గురివెందపేరులు ♦ చెరలాట మాడంగ
వక్షంబు చటిఁబోలి ♦ వఱలుచుండఁ
బొట్టిడునామంబు ♦ బిట్టుమోటగుమాట
కొండలదరిదుబల్ ♦ బండనడక
మొలకుమాత్రమె యాకుల ♦ వలువఁ గట్టి
చేత విల్లును బాణము ♦ వ్రేలఁగుచుండ
నెంతభీకరమృగమేనిఁ ♦ జింతఁగొనక
వేఁటలాడుచు వచ్చిరి ♦ యాటవికులు॥ 12

ఓరిబాబో! వీరిదేశపుబోయలు కానటుల దోఁచుచున్నది. చూడుము.

సీ॥ కనఁబడ్డమెకములుఁ ♦ దనబాణహతిచేతఁ
గ్రిక్కురుమనకుండ ♦ నుక్కడంచుఁ
బెనుగొండలను జీల్చు ♦ నెనుపోతుఁగొమ్ములఁ
బట్టిపాఱఁగ వైచి ♦ ప్రాణమూడ్చుఁ
దనముట్టితోడుత ♦ వని బుడ్డగించెడి
పందిమింటికి నేసి ♦ బలువుసూపు
మృగరాజనఁగనొప్పు ♦ మేటియాసింగముఁ
వాలంబుఁ బుచ్చుక ♦ లీలఁదిప్పు
నెక్కడియెలుకుతోకాని ♦ నిక్కముగఁ బి

శాచగణమట్టులే యుండి ♦ జంతువులను
బీకి దినుచుండి కేటికీ ♦ భీతి రమ్ము
పోద మెఱుకులు నీదారిఁ ♦ బోదు రరుగో॥ 13

ఓరి అన్నయ్యో! వాఁ డెవఁడు యమునిఁ దన్నినవర్చస్సుతో ను న్నాఁడు? వీరంతశుద్ధపశువులవలె నున్నారేమిరా? రమ్ము మన కేటికిఁ బోదము.

వ బా—ఆమె యెవతెరా? నిక్కముగాఁ బర్వత మంత యున్నది. ఓరి నీవనినట్లు నిక్కముగా నాదొంగమునిమూలముననే యివి యన్నియు బయలు దేరినవి. రమ్ముపోవుదము.

(నిష్క్రమింతురు.)

3 వ రంగము.

ప్రదేశము—ఆయరణ్యమే.

ప్రవేశము—సమాధిస్థితుఁడగునర్జునుఁడు.

అర్జు—(నిమానితలోచనుఁడై) జయశ్రీలోకశంకరా! భక్తవశంకరా! దుష్టనాశంకరా! మాంరక్ష! మాంరక్ష! మాంపాహి! మాం పాహి!

(శంకరపార్వతీనారదభృంగులు కిరాతవేషధారులై ప్రవేశము.)

శంక—దేవీ నీవేషము బాగుగా నీకుఁ గుదిరిన దని నాయభిప్రాయము.

పార్వ—(చిఱునగవుతో) నాథా! నాకు నీవేష మొప్పటయే కాదు. నాపూర్వస్థితిని జ్ఞప్తికిఁ దెచ్చి మఱింతమీాకు దర్శనీయముగ ను న్నది.

నార—అమ్మా! పూర్వపుదినములఁ దలఁచుకొనిన నెవ్వరికైన నొక్క

విధమయినయానందము పుట్టికమానదు.

శంక—వత్సా! నారదా! ఈముద్దుబాలకై నాపడినపాటు లీభృంగికే తెలియును.

పార్వ—నాపడినపా ట్లార్యులెఱుఁగరా?

నార—అమ్మా! లోకమాతలలో నగ్రగణ్యవైననీవు నీపతికై పడినపాట్లు నే నెఱుఁగనా?

శంక—నారదా! మన మిప్పటినుండియు నెఱుకలయానమాట లాడవలెఁజుమా!

నార—చిత్తము.

అర్జు—పశుపతీ! లోకాధిపతీ! ఓనగజాతాపతీ! జితరతీపతీ! నాకు నీవేగతి.

చ॥ ఎఱుఁగ నొకించు కేనియును ♦ నృత్యముఁ జేయుట భూతజాతి నాఁ
బరఁగెడునీజనంబువలె ♦ మాంసము నింత దినంగ లేను నే
నరుఁగఁగఁజాల నొక్కయెడు ♦ నైన శ్మశానమునందు రాత్రులన్
బరువడి నెట్లు ప్రోచెదవో ♦ భారము నీయదిసుమ్ము శంకరా! 14

నార—దేవా! వింటిరా యాతనివినయోక్తి? రాత్రులశ్మశానములందుఁ దిరుఁగలేడట. ఏమియుఁ జేతఁగాదట.

శంక—వత్సా! ఈతఁడు కడుంగడు భక్తుఁడుసుమా! ఈతనిఁ బ్రోచుటకైకదా యిట్టికపటవేషధారి నైతిని?

పార్వ—చాలుఁజాలు. నాథా! భక్తులఁ బ్రోచుట కిట్టికాపట్యముఁ బూననగునా?

క—ఓసీ! వెఱ్ఱిపార్వతీ! నే నించుక యాతనిధైర్యముఁ గనఁగుతూహలుఁడనై యిట్లు చేసితిఁగాని యాతని మోసపెట్టుటకుఁ గాదు. నే నాతనియభీష్టముఁ దీర్చుటకే వచ్చితి.

గీ॥ ఆతనికోర్కె యందరికోర్కె • యట్లగావు
భువనరక్షణమొనరింప • బూనివరము
గోరనైయుండు నీతని • ధీరతయును
స్థైర్యమునుగాంచఁగ ర్తవ్య • కార్యమిపుడు

(అర్జునుజూపించి)

మ॥ కనుమీ యాతనినిష్ఠలున్ మనలకై • కావించునా ప్రార్థనల్।
మనమే యాతనిఁబ్రోవకున్నఁ దగునే • మానుల్లెవన్నవ్వరే?।
యనుమానంబిసుమంత బొందఁబనిలే • దాసద్గుణుల్ మానవ్యునిన్।
మనమీక్షించినఁ గోడనే మనమున • న్నాత్రనింత మోమాసినీ!॥

(భృంగికై చూపిక్కనిగిడించి)

భృంగీ! ఇవి స్తుపుపోయి

ఉ॥ భీకరసూకరాకృతిః • వేగమె తాలిచి ఘుర్ఘురధ్వనిన్।
లోకజగంబులన్నియును • బీటలువారఁగఁ జేసి ప్రకటా।
స్తోకబలాన్వితంబులయి • సొంపగుదంష్ట్రలఁ జెట్లఁజీకుచున్।
దాకుచువాని నొందముచ్చు • తద్ధిరతక్ బహుధాచలింపఁగన్॥

భృంగి—— చిత్తము స్వామీ! (అనినిష్క్రమించును)

నార—— (తనలో) ఇప్పటివరకుఁజూడ నాకును గొంచెము భోజనముల వాసనల్లేయున్నది.

శంక—— కాంతా! నీచిన్నతనంబున నభ్యసించిన భాషనుపయోగింప నవసరము వచ్చినదిసుమా

పార్వ—— (చిరునవ్వుతో) నాథా! చిత్తము. అఁ- తప్పు! తప్పు! నాథాయనునది సంస్కృతమైనది. ఏలికాయని పిలువవలయును దయజూడ వేఁడెద.

(అంతలో నొక్క సూకరము భీకరముగా నొక్కుచుఁబ్రవేశించును)

ద్విరదగతిరగడ

నార— అబ్బురము గొల్పుచును ♦ నాపజ్జఁ జనుచుండి।
పార్వ— గొబ్బునను మీరిపుడు ♦ గూల్చుదఁగు ముదమందె॥
శంక— ఏమూఢుని దేకనుము ♦ యేపైనకోలలను।
మాయురే! దీనినిఁక ♦ మాయింపనేలలన!॥
నార— ఓహోహో యటుజూడు ♦ దూసలను దప్పికొనె।
పార్వ— సాహసముతోడనది ♦ సాపుగను బాఱిచనె॥ 18
శంక— (ఆశ్చర్యముతో)
హాయపచారము. అరరె! పడతి ♦ యురయుమట్ల।
పరువిడెనది ♦ నరునిపట్ల॥

(పందియర్జునుపైఁబడఁబోవును)

అర్జు— (కనువిప్పి) చాలువాగు ♦ సరగబంది!।
కోలవైచి ♦ కూల్తుబొంది॥
శంక— (సమీపించి) ఏలకూల్తు ♦ వేకలంబుఁ।
గోలడెనది ♦ గోత్రుగఁబు॥
అర్జు— (ధైర్యముతో) ప్రాణములను ♦ బాపనున్న।
దానిఁగూల్తు ధర్మమెన్న॥ 19

(అనిబాణమేయఁబంది యద్దానితో నదృశ్యమగును)

అర్జు— (తనలో) ఆహా! యిది మాయాసూకరమట్లు కన్పట్టుచున్నది వీరునెవ్వరో దివ్యపురుషులట్లు దోఁచెడిఁగాని నీచాటవికులుగ దోఁచరు. (ధైర్యముతో) కానున్నది కాకమానదు ముందెదులకేచింత! ధైర్యమే సర్వకార్య సాధనముకదా!

శంక— ఓయీ! దొంగమునీ! నాయూసదెబ్బఁదిని పాఱినపందిని గట్టితివేటికి!

అర్జు— ఏమిరా! యెఱుక లేనట్లు నిగిడెద వేమి? అదియుఁగాక సాత్త్విక మృగభూయిష్ఠంబగు నీకోనయం దీవు వేఁటకుఁ బోఁటు? పోపొమ్ము వృథా వాదములతో నేమి?

శంక— అబ్బో! బెబ్బులిఁ బోలి బొబ్బరింతువే: నేనెవ్వఁడనో యెఱుంగుదువా? నన్నొక కొండ జేఁనిఁగా దెలిసికొనుము. యూరకపోవుకునా! నామృగమ్ము నిమ్ము లేదా నిన్నిప్పుడ పడఁగొట్టెదను.

అర్జు— ఛీ! ఛీ! కొండజేఁడా నీ వేఁడ నన్నుఁ గొట్టుటేడ? అదృశ్యమైనదాని నేనేల తెచ్చెద మాయలమారివైన నీవే తెచ్చుకొనుము నీకు శక్తి లేదా!

శంక— నీకు శక్తి లేదా యనుచుంటివి! నీవే మాయలమారి వనుచుంటివే! కాఱుఁ బ్రేలి-వా నా బాణములఁ జవిఁ జూచెదవు సుమా! నా మృగము నిమ్ము.

అర్జు— ఓరోరీ! మాయకాఁడా! తామసప్రభూత ఓరిపిశాచాగ్రగణ్యా అదృశ్యమైన మృగమెటుల రానగును నీ బాణములఁ జవిఁ జూపెదు వాకయ్యమునకుఁ గాలుదువ్వుదు వేల? నీదారిని నీవు పోలేవా? యూరక యేల చెడిపోయెదవు?

శంక— తోదకవృత్తము॥ ధీరతఁ బోలను దేఁ గామనుష్య ।
గ్రావలనుం చెడఁ గాంచుము రా ॥

అర్జు— రా రా! యిదే లత్వా రన్ దనువున్ ।
క్రూరశరంబులఁ గ్రుచ్చెదరా ॥ 20

(అని లేచి ధనుష్టంకారము చేయును)

శంక— వనమయూరము.

ఏలయుఁగే నీశముప విం తిలుగఁ జేయున్ ।

చాలును? చూడుమిదె ◆ చక్కని శరంబుల్

(అని బాణము వేయును)

అర్జు—చాలును బ్రతాపములు ◆ సాకెడి నివేనా ।

వ్యాళములఁ బోలెడివి ◆ పాశుగ శతంబుల్ ॥

(అని బాణములేయ శంకరునకుఁ దగులకే యదృశ్యమగును)

అర్జు—ఆశ్చర్యముగాఁ (దనలో)

ఉ॥ బాణములేయు కౌశలము ◆ భగ్నము జెందెనొ గాండివంబునా ।
పై నిదయన్ ద్రోలంగి శర ◆ వారములుర్వ్విఁగ జేయమానెనో ।
మానితుఁడీవ నాటుఁడుర ◆ మారమణుండొ నరుండయా ద్రుతస్ ।
గానఁగ వచ్చు శంకరుఁడో ◆ కాని శరంబులదృశ్యమయ్యెఁగా॥ 22

(ధైర్యముతో) ఎవరైన నెట్టులైన గానిమ్ము నాక్షత్రియైక భూషణంబగు ధైర్యము వీడరాదు (తూణీరములలో బాణములు లేక పోవుట నూచించి తనలో) అయ్యో! యిదేటికి? అక్షయంబులగు మత్తూణీరంబులు బాణహీనంబులయ్యె నిక్కముగా నితండు దివ్యపురుషునిగాఁదోఁచెడి నెవరైనను ఏదిపోయినను వెనుకకంజ వేయనగునా? (ప్రకాశముగా) ఓరీ చూడుమిప్పుడ నిన్ను గుట్టలుబట్టించెదను. కొండద్రిమ్మరి వైన నీవిప్పుడ ప్రక్కకుఁ దొలఁగి తివిసుమా! (అని గాండీవము విసరును. అదియదృశ్యమైపోవును గదను విసరును తుదకన్ని సాధనములు నిట్లే యదృశ్యమగును) (తనలో) ఎన్నిపోయినను దేహమున్నదికదా! ప్రాణమున్నంతవఱకు ధైర్యము వీడరాదు (ప్రకాశముగా) ఓరోరి మాయలమారి! నాయాయుధములెల్లఁ బోయినవని చంకలెగురవేయకుము అశనిపాతంబులంబోలు నాముష్టిఘాతంబుల జవిఁజూడుము (అని మీఁదఁబడి కొంతతడవు కెనగులాడి మూర్ఛఁజెందును)

శంక— (అమితానంద పరవశుఁడై పార్వతితో ప్రసన్నుఁజూచి)

ఉ॥ కంతుశరంపుతమ్మిపైలి ◆ కంటిరో! కంటివె! యాననసుందరా!
కాంతుఁడుపంత మొందితన ◆ గాండివముఖ్యసుసాధనంబులన్!
వింతనదృశ్యమొందినను ◆ వీఁకనపక్రపరాక్రమార్యుఁడై!
యెంతయునన్నుమార్కొనెన ◆ హీనమనోవిభవాను భావుఁడౌ॥

ఆహా! యితని ధైర్యము! కాంతా! మనకిఁక నీకాంతారసంచారకులవేషంబుల తోనేల యథారూపంబులఁ బొందనగు

(నారదాదులు యథారూపులగుదురు)

శంక— (అర్జునుపైఁ దృష్టి) వత్సా! లేలెమ్ము.

ఉ॥ ధరణిని నిన్నుఁబోలునరు ◆ దారధరాధర ధీరులేమలే।
రరసినయంత మేరఁగను ◆ నప్పటియాగమానాటకోటిజే।
రిక్ష్రప్రమథాళిగానుమన ◆ ౦చిన శంభుఁడనైతి నేనునే।
వరముగఁ గంగనిచ్చెదను ◆ పార్థివ! కోరుమినన్ను నిప్పుడే॥ 24

(చేయూతయిచ్చి లేవఁదీయును)

అర్జు— (లేచియమితానందాశ్చర్యనిమగ్నుఁడై బద్ధాంజలితనిలచి)

దండకము:— శ్రీమన్మహాదేవ దివ్యప్రభావా! ననన్గావలేవా
యుమాలోల! వ్యాళాళిమాలా! సురాళిందహింపల
గనే తెంచుహాలాహలంబిటిలోఁ ద్రాగఁగాలేదఁ నా
మీఁద నీ దాదయేతూరదబిందాదటన్ జిల్కఁగా రాద?
పాపంబుఁ బాపంగ నేపైన నీపాద్రిపుత్రప్రోద్ధునన్ బద్ధ
హస్తుండనై నిస్తులాతిశింజపింపన్నిలింపానుకంపా!
యనంగాంగభంగా! శుభాంగా! కృపంగాచు గంగా
ధరా యీధరన్ భూధరవ్రాతమందున్ ఘనంబైన
మోసంబుజన్మించె నోర్వంగలేనింక దారిఁజయన్

జూపిఁగావచ్చునే నన్ను దాసాను దాసుండ వేసారియో
సారె నీ గానసుంగాంచఁగాఁగ నిల్చితిన్ బ్రోవుమీ నన్నుఁ
దుభయన్నమస్తే నమస్తేనమః॥ 25

(శంకరునకు సాష్టాంగ నమస్కారమాచరించి పార్వతితో) అమ్మా! పార్వతీసతీ! భవత్పుత్రుఁడు నమస్కరించుచున్నాఁడు (అటులచేసి నారదునితో) నారదమునిపుంగవా దాసుఁడు కేలుమోడ్చుచున్నాఁడు (అట్లుచేసి బద్ధాంజలుఁడై నిలచును)

శంక—వత్సా! నీవుగోరెడి వరంబు నేనిచ్చెదను నీకొక నీశత్రువులే కారు నీచతుర్దశభువనంబులలోఁగల నరసురాసురకిన్నర కింపురుషాద్యఖిల జీవులును వశంవదులవుదురు. వేయి నేలనాకంటెను నివు వేయిమడుంగులు బలుండవౌదువు. మఱియు

గీ॥ అస్మదస్త్రసంతతి నెల్ల ♦ నతిసుప్ర
భావభూయిష్ఠమై యొప్పు ♦ పాశుపతము
నిచ్చెదిదిగో! కైకొను ♦ మిపుడు తత్ప్రి
యోగవిధినుపసంహార ♦ యుతముగాఁగ॥ 26

[illegible]—ధన్యోస్మి! ధన్యోస్మి (అనికైకొని నమస్కరించును)

[illegible]— (చిఱునగవుతో) నీపోయిన సాధనము లన్నియు నాయందలీనమైనవి. కానినీకొసంగెదఁ దీసికొనుము

—రక్షింపఁబడితిని (తీసికొనును)
(అంత నాకాశమునుండి శంకరార్జునులపై బుష్పవర్షము తరువాత)

మ॥ భళిరే! కంటిమి యిట్టి వింత లెపుడున్ ♦ భక్తాగ్రగణ్యుండవా!
యళికాక్షుం గరశాత ఘాతతతుల ♦ త్యంతాద్భుతంబౌనఁగా!

నలయంజేసి వరంబు పాశుపతది ◆ వ్యాస్త్రంబుగాఁ బొందితి।
యిలలో నీకుసమాన మానవులు లే ◆ రెఱుంగనన్ బార్థివా॥ 27

క॥ భక్తులఁ బ్రోచుటయందా।
సక్తుండవగుదువిజంబు ◆ శంకర! చాలన్
రక్తార్ద్రితనుఁ డవయ్యును।
భక్తునకీతనకిఁ బాశు ◆ పత మొసగితివే॥ 28

(దేవదుందుభులు మ్రోగును)

శంక.—కుమారా! దేవతలందరు నీవలన నొక కార్యార్థులై మింటనలంకరించిరి. నాకుఁ దడవయ్యెనేఁ బోయెద. ఏరికిని సురనికరంబ వశ్యపూజ్యంబని నమ్ముము.

అర్జు—అనుగ్రహింపఁబడితిని (అనినమస్కరించును)

శంక—సర్వాభీష్టసిద్ధిరస్తు.

పార్వతి—(నమస్కృతి నందుకొని!) వత్సా! దేవేంద్రవైభవము బొంది సర్వసుఖంబులనొందుము.

నార—(కేలెత్తి మ్రొక్కులందికొని) అర్జునా! తండ్రులమాటఁ జెల్లించిన శ్రీరామునిభంగి ననంతకళ్యాణ గుణోపేతుఁడవగుము.

(శంకరాదులంతర్ధాన మొందుదురు).

అర్జు—ఆహా! శంకరుని కరుణాతిరేకముగొనియాడ సురలకునలవి గాకపోయెనిఁక నేనెంతటివాడ!!

గీ॥ భక్తపురుషులపాలిటి ◆ పారిజాత।
మార్తులకు నాకృతిని జెంది ◆ నట్టిరక్ష।
దీనులకయి పుట్టినయట్టి ◆ దిట్టజెట్టి।
వర్ణనము జేయఁగలమె? ఆ ◆ యార్ణవుశివు॥ 29

ఆహా! నాపుణ్యంబేమని చెప్పుదు? మునిజనహృదయాగోచరుం

డగు నీశ్వరుఁ గన్నులారఁ జూడఁగలిగితి. (అని యేదియో యాలోచించి పైఁ జూచి) ఆహాహా! ఇదయేదో రెండవ మార్తాండుఁబోలి యొకతేజఃపుంజముగాన నగుచుండె.

గీ॥ దివిజుల భవునకంపిన ♦ దివ్యయనఁగ।
భీకరాటవిననుఁదేల్చు ♦ వెలుఁగనంగఁ।
గళఁదుఱఁగలించుసుధతోడి ♦ కలశమనఁగఁ।
తూరుపునలేచె సూర్యుని ♦ తేరుఁబోలి॥ 3

ఆహాయిపుడెంతయు నాకాశము రమణీయముగానున్నది

గీ॥ పశ్చిమాశావనితఁ జేసు♦ భానుఁజూచి।
యంబుజాతా లలనఖుభ♦ యంబు,జెందు।
ననుచు బ్రహ్మ బంపిన కైత♦ హార్కబింబ
మనఁగఁజనుదెంచెడిఁహాహా♦ యావెలుంగు॥ 31

(పరికించి) ఓహో రాను రానునాదగ్గరకే వచ్చుచున్నట్లున్నది ఇది యేదియైయుండునోకదా! (పరలఁబరికించి) ఇదియొకదివ్యరథముగాఁదో,చుచున్నది. కనుఁగొనెదఁగాక

(అంత పైనుండి మాతలియింద్రరథముతోఁ బ్రవేశించును

మాత— పాండవమధ్యమా! అర్జునా! అఖండసారథినగు మాతలి నేనమస్కరించుచున్నాను

గీ॥ అసురసంఘుంబు దోలంగ♦ నమరనాయ।
కుండధివసించు రథమిది♦ చండగతిని।
బాశుపతము నొందినపుత్ర♦ వరునినిన్నుఁ।
దోడితెమ్మని నీతండ్రి♦ నేఁడుబంపె॥ 32

అర్జు— నిర్జరనాయక సారథినిగుమాతలి నీకుస్వాగతము. వనవాసబద్ధుండగు నేనెట్లిప్పుడక్కడకు రాగలను

మాత— కుమారా అమరాజ్ఞ నుల్లంఘింపఁదగదు నీతండ్రియగునా యింద్రుఁడవియన్నియు నొప్పింతుఁదీసికొని రమ్మనియెఁ గాన శీఘ్రంబుగా బయల్దేరుటయే సమంజసంబని తోఁచెడి తరువాత నీచిత్తము.

అర్జు— (ఆలోచించి) సరేఁనడువుము. (అనిరథమెక్కును)

మాత— (తానురథమెక్కి పైకిలేచుటసూచించి) అర్జునా చూడుమా పడమటిదెస నీరాకఁగోరిన నాకవాసుల మనంబులఁ బోలి రాగయుక్తంబై యెట్లు విరాజిల్లుచున్నదో! కుమారా భూమి వైపుకఁ జూడుమా

సీ॥ తరణికిరణసక్త॰ తరుశాఖలెల్లెడ
స్వర్ణలేపనదీప్తి॰ సంగ్రహించె।
దముఁగొట్టవచ్చిన॰ శామవైరిగ్రుంకఁగ
దలెనంచునీడలు॰ తాఁపువారె।
నిష్కుహాంతరశీమ॰ నీడశింభకభక్ష్య
త్రోటులైనవిహంగ॰కోటిపాఱె।
నరవిందమకరంద॰ పరితృప్తమధుపముల్
పట్టువడుదునుంచుఁ॰ బాఱిపోయె।

అరరే! యర్జునా కనుంగొనుమా యటు

గీ॥ స్వర్గమున నీకయి చెలంగు॰ సంబరములఁ
గాంచవేడుక వేగమే॰ కంజమిత్రుఁ
డదిగో! భూస్థలినివదలి॰ యమరలోక
మొందఁబోయెనా వ్రాలెడి॰ నందమునను॥ 33

(నిష్క్రమింతురు)

ఇదిద్వితీయాంకము

ఓమ్

శుభమస్తు.

పాశుపతార్జునము.

తృతీయాంకము.

1 వ రంగము.

ప్రదేశము—స్వర్గపురపుబయలు.

ప్రవేశము—రథముపై నర్జునమాతలులు.

మాతలి:—మధురగతి రగడ— కాంచినస్వర్గము ♦ కన్నులవిందగుఁ ।
గాంచనమయప్రా ♦ కారముబొందగు ॥

అర్జు— మాతలి! యివెకద ♦ మానగుబురుజులు ।
యే తెఱఁగుననివి ♦ యెక్కిరిదివిజులు? ॥

మాత— ఎత్తనినీవిపు ♦ డెంతయుఁబల్కెదు ।
నత్తినమెట్టుల ♦ నరయఁగఁగుల్కెదు ॥

అర్జు— అల్లదియేటిది? యాకసమందున ।
మెల్లగనాడెడి ♦ మించులచందున ॥

మాత— అయ్యదెకేతన ♦ మాడెడిఁగుల్కుచు ॥
జయ్యనదళ్కులఁ ♦ జాలఁగఁజిల్కుచు ॥

అర్జు— అద్దిర! చూడుమి ♦ యంబుధిఁబోలెడు ।

పెద్దతరగములఁ ♦ బిట్టుగఁ గ్రాలెను ॥

మాత— కందకమదెసుమి ♦ కాంచుమియూరక ।

బొందుగ రాఁగఁగఁ ♦ బోలదదేరికి ॥

అర్జు— అబ్బురమయ్యెడి ♦ నరయుము మేడలు ।

గొబ్బునమణులను ♦ గూర్చిరిగోడల ॥

మాత— ద్వారముకనుమదె ♦ చారిపురముకయి ।

వారుగొనిల్చెను ♦ పర్వులుమనకయి ॥

అర్జు— జాలముసేయకు ♦ సరగుననరిగెద ।

మాలలితామసు ♦ లడుగులకెడఁగద ॥

మాత—ఆపైన నక్కడనేవారినిఁ గలసికొని పురప్రవేశముగావింతుము.

అర్జు—సరే రథముబోనిమ్ము. (రథముతో నిష్క్రమింతురు)

2 వరంగము.

ప్రదేశము. ఊర్వశిమేడపైగది- (ప్రవేశము ఊర్వశిసఖిసహితయై

చెలి— అమ్మా! యూర్వశీ! యీవెలుగేమిటికి రక్తచంద్రికవలె నున్నది!

ఊర్వ— ఓసీ! వెఱ్ఱిదానా! యిదియేనీ మొఱ్ఱని మహతాబు.

చెలి— ఆహాహా! చెలీ! చెలీ! చూడుచూడుము స్వర్గమంతయు వసంతమహిమమైపోయినది!

ఊర్వ— ఓసీ! వెనుకనల్ల యైరావతారూఢుఁడైన నరవసంతుని మహిమఁదెలుపుటకుఁ గల్పినవచ్చమహతాబు గానియీవసంతుని మహిమకాదే!

చెలి— (చూచి) ఔనే! చూడు! యీవాహనములేమిటికిన్ని బయల్దేరినవి? ఎన్ని గుఱ్ఱము లెన్ని యేనుఁగులు!

ఊర్వ— ఈయుత్సవ మనుభవించుచుండిన నరుఁడెవఁడో కానియిట్టి వెన్నఁడు విననైనను వినలేదే?

చెలి— తొందరపడెదవేటికి కన్నియునుఁజూచెదము

ఊర్వ— (పరికించి) కానుగాను వారిరూపములించుక తెలియవచ్చుచున్నవి. అయ్యైనాతను మీఁదనిద్దరిలో నవతలివాఁడునా నాథుండైన చంద్రుఁడే యివతలివాఁడెవ్వఁడో తెలియకున్నది. (తనలో) నామనసులో నాచిన్ననాఁటినుండియు నిల్చుఁగట్టుకొనియున్న యర్జునభూపాలచంద్రుఁడు కాఁడుగదా! యిదివఱకెన్నఁడునుఁ జూడలేదు కావునఁబోల్చ లేకున్నాను.

చెలి— చెలీ! ఏటికటుల నివ్వెఱపడుచుంటివి?

ఊర్వ— ఆదీప కాంతులు నాకన్నుల మిఱుమిట్లు గొల్పుచున్నవే?

చెలి— (నవ్వుచు) ఆసుందరాకార దీపకాంతులునిన్నుఁ గలిసెనేమో యనుకొంటిని అట్లు కాలేదుకదా?

ఊర్వ— (తనలో) ఔను నిజముటులే, (ప్రకాశముగా) పరిహాసముజేయుచుంటివా యేమి?

చెలి— చెలీ! చెలీ! (అనియేదియో యాలోచించుచున్న యూర్వశి నిగదిపి) చూడుచూడు మాతనిరూపరేఖా విలాసములు గాను గాను స్పష్టపడుచున్నవి.

ఊర్వశి— (అమితానందముతో) చెలీ! చెలీ!

మ॥ భళిరే! యీమొగమందమున్ నిగనిగ్గై ♦ భాసించు నాకాంతియున్।
బలమైనట్టియురంపుసొంపహహాసం ♦ భావ్యంబులౌ పల్కులున్।
వెలయన్ దీర్ఘపు కన్నొమల్ మిసిమియై ♦ వెల్గొందు మీసంబులున్।
జలజాతాస్యము గల్గునీతనిని నా ♦ సంబేదిపేరెద్దియో॥ 2

చెలి— ఆహా! యిప్పుడుకదా నా యనిమిషత్వముసార్థకమైనది.

ఊర్వ— (తనలో) ఏమియీసౌందర్యము.

ఉ॥ అబ్బ! యిదేటిరూపితఁడ • నంగుఁడనంగనునంగరంగుఁడే
నిబ్బరపుంసుధాకరుఁడొ • నిందలచేత కళల్కొఱంతగా
విబ్బలవంతుఁడెవ్వఁడొ యిఁ • కేభువికీబతియో? నిగారపుం
గుబ్బలఁగ్రుచ్చి కౌఁగిటను • గుల్కనికల్కికి జన్మమేటికీ ॥ 3

చెలి—ఏమేయూర్వశీ! అట్లేకూరుచుండి యొకేచూపుచూచుచుంటివి. నీవిలోకన చంచరీకములాతని వదనపద్మ మరందముఁ బీల్చుచున్నవా ?

ఊర్వ—(తనలో) అతనివదనపద్మమరందమేకాదు ! అధరసుధారసమే గ్రోలింప నిశ్చయించుకొన్నవి. (ప్రకాశముగా) చెలీ ! చూడు మేమిసౌందర్యమే !!

సీ॥ పెనవేసికొనివాసిఁ • గనిభాసితంబైన
భుజయుగంబున మెండు • బొల్చువానిఁ ।
గమలంపుఁజెలువంబు • నముదంబు ననయంబుఁ
గూర్చెడివదనంబు • గుల్కువానిఁ।
గడునింపుఁగలిగింపు • కాయంపుమురిపెంపుఁ
దళ్కుబంగరునెన్నఁ • దనరువానిఁ।
జెలువారసరివార • ములవారితముఁజేరఁ
గాలఁజమిరేడిపి • క్రిమబలాఢ్యు।
మిసిమికెక్కన నూనూఁగు • మీసగాని।
సృష్టిఁజేయంగ నజుఁడెంత • కష్టపడెనొ।
కమలనాభునిఁగూర్చిన • గట్టితపసు।
నిట్టివానిఁ జేయనెపోలు • బిట్టు

చెలి— ఆహాహా! యూర్వశీ! నీవనినట్లు బ్రహ్మకెక్కడిదింత సామర్థ్యము! అబ్బ! యీధ్వని యేమిటి! చెవులు చిల్లులు వ్రోవుచున్నవి

ఊర్వ— (తనలో) ఆహా! యీతఁడు నిక్కముగ నర్జునుఁడే కాకున్న నీరూపు పరున కేనికున్నది!

సీ॥ ఈమానవుజగాన ◆ నేమానవతిగానఁ
దానవైఁబడఁగదు ◆ దమకపడదు!।
యీభూమిపతిఁజూడ ◆ నేభామకడు ప్రేమ
మనసులోఁదలఁచుచు ◆ మఱుఁగఁబోదు!।
యీసారుమరుఁగేర ◆ హీంతమారసేనారి
బలువుకౌఁగలిఁగోరి ◆ యలసిపోదు!।
యీప్రౌఢమతిఁజూడ ◆ నేప్రోడతనుఁగూడ
వేఁడగామనసును ◆ వెంటనిడదు!।
యితనిఁగాంచియునేసతి ◆ యిందుపైని
గందుగనదు? యీసుకుమారుఁ ◆ గాంచియేసు
దతియు నీసు మధుపములపైఁ ◆ దాల్చఁబోద?
కాననేనింక ధృఢమనం ◆ బూనగలనె!॥ 5

చెలి—(తనలో) ఈపె యీదినమునఁ గ్రొత్తగాఁ గనంబడుచున్నది. కులము జెఱచెడి బుద్ధులిట్టియవి నీతులకుఁగాక యొండొకరికిఁ బుట్టునా? (ప్రకాశముగా) చెలీ! యీపులకాంకురము లేటికే యీనిట్టూర్పు లేమిటే? ఋషియున్నియు నీనాథునిఁ జూచియేనా? (కదిపి) కదలకుంటివేమే? యోసినీవిక్కడుంటివా లేవా?

ఊర్వ—(కోపముతో) నీవుంటివాయని యడుగుచుంటివి నీకన్నులగపడుచున్నవా? పిచ్చిదానా! పిచ్చియూహలఁ దెచ్చికొనకుము.

చెలి.— కాదే ! నీహృదయము పరువెత్తుచున్నదని చెప్పితిని. పోనిమ్ము పిచ్చివారలకు మంచివారు పిచ్చివారేలే ! అని నంతఁగోపము నాకురాదు.

ఊర్వ— అబ్బ! యెందులకే యీగొడవ ! చూడుమానుందరాకారుని. యింద్రునిఁగిందునిరూపముచేత సేయెట్లుసిగ్గుపఱచుచున్నాఁడో!

(తనలో) ఆహా ! యెట్లోకదా !

మ॥ తళుకుల్జిల్కెడు వీనికౌఁగిటనునం ♦ దంబొప్పఁగాఁదేనెసో ।
నలనూరించెడి మోవినాదుమొనవం ♦ టన్ నొక్కుచుంగబ్బిగు ।
బ్బలురమ్ముత్తఁగ హత్తిమత్తిలినయా ♦ పంచాస్త్రిపేరన్ లలా ।
మలఁజిత్తంబులనేఁచునీతనిపనిం ♦ బట్టంగనేనోదునే॥

ఈతఁడర్జునుఁడే కానియెడల నన్నేల మరులఁగొల్పును ? నిక్కముగ నీతఁడా ధనంజయ భూపాలవతంసుఁడే !

చెలి— సఖి ! యూర్వసీ! మానవవ్రతము బూనితివేమే ? ఎవనికొఱకీతపము. నీవుచెప్పకున్ననేఁ గనుఁగొనలేనను కొంటివా ? చూచినవారి నందఱి మోహించుట మనలో నెన్నఁడు లేదుసుమా !

ఊర్వ—(ఉస్సురని) చెలి ! యేటికే యిట్టిమాటలు నేనుగాని చూచినవారినందఱి మోహింతుననుకొంటివా ? నానాథునే చూచుకొనుచుంటిని.

చెలి—(నవ్వుచు) నాథునికొఱకేయని నేను నెఱుఁగుదు నాతఁడెవ్వఁడోయనికాని.

ఊర్వ—చాలుఁజాలు నూరుకొనుమిఁకఁ (వీధిపై పురకుజూచి) చూడు చూడు మావందిమాగధులేలాగునఁ బోవుచున్నారో ?

చెలి—ఉండుముండుము ! అతనినే పొగడుచున్నట్లున్నది

ఊర్వ— (తనలో) అర్జునుఁడనియే వీరలందురా ?

(నేపథ్యమున)

గీ॥ అచ్చరనై నవలపించు ♦ నందకాఁడు ।
పశుపతినిగొట్టివరమొందు ♦ బలయుతుండు ।
లలితఖాండవదహనంబు ♦ సలిపినాఁడు ।
అసురనాయకు పుత్రుఁడీ ♦ యర్జునుండు ॥ 7

ఊర్వ—(అమితానందపరవశయై) ఆఁ ! ఆఁ ! నాయర్జునుఁడే ! నాప్రేమానిధియే ! నామనోహరుఁడే (అనిమూర్ఛిల్లును)

చెలి—(అబ్బురముతో) అయ్యో ! యిదియేమిటిది యేమిటి ? చెలి ! చెలి ! అయ్యయ్యో ! జేలా ; పేరువిని మూర్ఛిల్లువార లుందురా ?

(అనికొంగున విసరును)

ఊర్వశి—(ససంభ్రమముగాలేచును) ఆహా ! చెలీ ! నేనేమైతిని.

చెలి—చెలీ ! యూర్వశీ !

గీ॥ ప్రాణసఖినైన నాకుఁజె ♦ ప్పకయెపోయి ।
మొన్నినాళ్ళనుండియునీవు ♦ నీతనికయి ।
మగుని చుఱుకైనముల్కుల ♦ మఱఁగితమ్మ ।
పణ్యవనితలకిదియేటి ♦ పాటియమ్మ ? ॥ 8

గీ॥ వలపులుండినఁగాంతలు ♦ వారినివల ।
పించితుట్టతుదకువిల ♦ పింపఁజేసి ।
మనసులోఁతునుగనిపెట్టి ♦ మఱికవయుదు ।
రంతెకాని మొదటనేయి ♦ టగుటకలదె ? ॥ 9

గీ॥ అన్నికులములకంటెను ♦ నధికమైన ।
గుట్టుగల్గినవేశ్యల ♦ కులమునందు ।

జననమొందితివి; మఱెని ♦ ర్జరలతాంగి ।
వైతివట్టినీకఁ బెఱుట్టి ♦ యాతిఁ జెప్పుము ॥ 10

ఊర్వ—(నిట్టూర్పుపుచ్చి) అబ్బ ! నీమాట లిప్పుడునాకు వినంబడుట లేదు. నాకేమియో జ్వరము వచ్చునట్లున్నది అకటా ! యీ బ్రతుకు నాకింక (అని చెప్ప లేక కన్నీరునించును)

చెలి—(కన్నులనీరుఁదుడిచి) బేలా ! యున్నది యున్నటుల చెప్పక నన్ను వేధింపనగునా ? నీచెలినగు నాకే చెప్పకున్న నెట్లింక . నీ హృదయ చోరుఁడితఁడేయని స్పష్టపఱిచినయెడల నిప్పుడే యా తని నీవ్వుకొని రాలేనా ?

ఊర్వ—అమ్మా ! నీవే నాప్రాణమవు యూమైరావతారూఢుఁడైన యిం ద్రుఁడి ద్విడియుఁడే యాయర్జునుఁడే (వీథివైపునకుఁజూచి) అయ్యో ! అప్పుడే యీయుత్సవము దృశ్యమైనది. అయ్యో ! యింకనొక సారియైనఁ జూచుకొనుటకు నోఁచనైతినే ? యేమిసేయుదును.

గీ॥ ఆసాగనుగాని నొకసారి ♦ యైనఁగనుఁ ।
గలుపుఁదీరఁగాఁగాంచు భా ♦ గ్యంబు నాకుఁ ।
గలుగదయ్యో ! నక్కటకటా ! ♦ కులుకులానిఁ ।
గాంచకుండిన నేబ్రతుకు ♦ కంగలానె ? ॥ 1

చెలి—అమ్మా ! యూర్వశీ !

గీ॥ బాల ! యేలయీలీలలఁ ♦ జాలగవిల
పించ నీనిలింపతతి నె ♦ యింపుమీఱఁ ।
ద్రిప్పినయటు లిరుగఁజేయు ♦ దిట్టనీవు ।
చేయిచాచి మునులఁబెచ్చు ♦ చెలిని నేను ॥ 12

సీ॥ కనవలవంతఁబొ ♦ క్కంగనేల ? ।
చెప్పులఁబట్టి యీడ్చుకవత్తుఁ ♦ జెలువునిపుడు ।

తాల్మిఁబూనఁగనగుఁగాని ♦ ధవునిఁదలఁచి ।
యట్టిమూర్ఖులుదగునవే ♦ శ్యాలముగామె? ॥ 13

గీ॥ అదియుఁగాకమున్ నీవల ♦ లందుఁదగిలి ।
గిజగిజైన మునులకన్న ♦ విజయుఁడధికుఁ ।
డఁటవె? రూపునమాత్రమే ♦ మంతయుట్టి ।
పడెనె? నల్లబొగ్గునుఁబోలుఁ ♦ వాఁడుపడఁతి! 14

ఊర్వ—చాలుఁ జాలుబాగు గావాఁగితివి !!

ఉ॥ అమ్మకచెల్లవానినయ ♦ నాంబుజముల్భుజముల్వికాసమా ।
నమ్మగునెమ్మొగంబునల ♦ నాఁచునుబోలు గురుల్కనుంగొనన్ ।
బమ్మొగవ్రాక నిల్చుదురె? ♦ పాదములన్ బడివేఁడరే? కడున్ ।
గమ్మనిమోవినిచ్చితముఁ ♦ గావుమటంచునునెట్టిప్రోడలున్ ॥ 15

గీ॥ అట్టికులుకుసోయగమెందు ♦ నరయఁగలమె ?
వానివర్ణింపనాశేష ♦ నరునికగునె? ।
పుట్టినందులకాతనిఁ ♦ బొందవలదె ? ।
అతనివిడనాఁడి నేనింక ♦ బ్రతుకుటెట్లు? ॥ 16

చెలి—ఆహా ! యీవెవలపు తలకెక్కినది దింపుటసాధ్యముగాదు ! ఇంకనుపేక్ష జేయరాదు (ప్రకాశముగా) సకియా ! యేటికీ మాట. నీనెచ్చెలినైయుండియు నేనూరకుందునా ? వానిలోఁ బరచుటెంత వంతదక్కినకర్తవ్యాంశ మాలోచించు. టొప్పు గాని వాపోవనగునా ?

(అని చేరఁదీసికన్నీరుఁ దుడుచును)

ఊర్వ—అమ్మా ! నేనింకఁబ్రతుకఁగలనా ? అతఁడా కనుమొఱఁగి పాఱిపోయె. నీవలఁజంద్రుండే కాఁబోలు.

గీ॥ శాతశరములఁబోలిన ♦ చంద్రికా కి ।
రణము లేపుమైనామీఁదఁ ♦ గనలి యేయఁ ।
గాఁదొడంగెఁ బయోముఖ ♦ గరళకలశఁ ।
బోలి; యేమి సేయుదుఁబువ్వుఁ ♦ బోఁడియింక ॥ 17

సఖి ! చూడు మెట్లు న్నాఁడో వానిరూపుమాయ !

గీ॥ విరహిణీ కాంతపాలిటి ♦ విషమనంగ ।
సూనశరుబాణములనూఱు ♦ సానయనఁగ ।
దోషమను కాంత దాల్చెడి ♦ తోయజమనఁ ।
మింటవెలుఁగొందుజాబిల్లిఁ ♦ గంటెఁగిసకియ! ॥

చెలి—(తనలో) పచ్చకామెర్లుండుదానికి జగమెల్లఁ బెండ్లికొడుకులాటు యబ్బురమా ?

ఊర్వ—(కోపముతో) ఓరీ ! దోషాకరుఁడా నీకుసిగ్గులేదుకద రా !

ఆ॥ వె॥ విరహిజనులనీవు ♦ వేధింపకుండఁగఁ ।
గాలకంఠుఁడపుడు ♦ కాలఁజమిరె ।
నెలకునొక్కసారి ♦ విలయించునీవిప్డు ।
సంబ్రపడెదవేర ? ♦ చంద్రహతక ! ॥ 18

అయ్యో ! వీఁడెన్ని చెప్పినను వినఁడు నాబ్రతుకింతే ! (కొంత సేపూరకొని) అమ్మయ్యో! యిదియేమే యగ్నినుండి వీచెడుగాలియిట్లు నన్నుఁ జుట్టుకొనుచున్నది ?

చెలి—(తనలో) ఇవియన్నియు విరహపిశాచలక్షణములు (ప్రకాశముగా) చెలి! యిది యగ్నివలెఁ గ్రాఁగుచున్న నీదేహముపైఁ బడుటచే నంత వేఁడిగా నున్నదికాని యదిమలయమారుతము.

ఊర్వ—ఓరీ ! మలయమారుత ఛండాలా !

క॥ ఏమిర ! కన్నులఁగానక
భామలనొంటిగనుజూచి ✦ బాధించెదవే ।
పాములకెఱచినజావవ ।
హా! మారుత మాదుపాప ✦ మో యిటులయ్యెన్ ॥ 20

(ఉస్సురని) అయ్యో! వీరందఱింతే ! వీనికిఁ దోడుమదనుఁడును నామెద గదలఁబడునగు స్విదరముల వదల మొదలుపెట్టె. ఇఁక నేమి సేయుదు.

క॥ అదిరా ! మదనా ! యిదియే
యదనా? యెదనాటనేయ ✦ నాశుగశతముల్ ।
మొదలే శివుచేనొడలున్
వదలెన్ గదరా ? మఱేల ✦ బ్రతికితిమూర్ఖా ॥ 21

అయ్యయ్యో ! చెలీ ! యిఁక నే బ్రతుకఁజాల సమయుదమన్నఁ బ్రాణములు పోకుండ నమరనై పుట్టితినిఁక నెట్లు? చెలికైనఁ గరుణవ్రేడునుదు. అతఁడా నన్నెఱుఁగఁడు కాలమా విపరీతమయ్యె నేమి సేయుదు. నెవరి శరణుఁ జొచ్చెదను? ఏదిదిక్కు ?

గీ॥ కటకటా ! చెలి ! నేబ్రతు ✦ కంగఁగలనె ? ।
తీవ్రవిరహంబుపాలయి ✦ తెరువుఁగాన ।
కార్తనై విలపించుని ✦ యతివఁజూచి ।
నలినలోచన ! కాచిపు ✦ న్యాంబుఁగనుమి ॥ 22

(అనిపాదములపైఁబడి యేడ్చును)

చెలి—సఖీ ! యూర్వశీ ! యిదియేటిమాట ! లేలెమ్ము ! నాకుఁబుణ్యంబు వచ్చెను గనుక నా నిన్నుఁ బ్రోవవలెను ? యింతవల వంతఁ బొందఁదగదుసుమా! అతఁడుకాని మునీశ్వరుఁడనుకొంటి

వా? వాఁడునొక నరుఁడే యతనివంచించుటెంత ?

ఊర్వ—అమ్మా! యాతఁడునన్నుఁ జేపట్టునా ?

చెలి—చేపట్టక మానునా ? మనసంగతి నెఱుఁగఁడా ?

ఊర్వ—ఏమిసేయుదువ్వో నీదియేభాగ్యము.

చెలి—రమ్మా పోయి కర్తవ్యమాలోచించుకొందుముఁ

(నిష్క్రమింతురు)

ఇది తృతీయాంకము.

SREE VEMANA ANDHRA BHASHA NILAYAM HYDERABAD

ఓమ్

శుభమస్తు.

పాశుపతార్జునము.

చతుర్థాంకము.

1 వ రంగము.

ప్రదేశము—ఇంద్రసభాద్వారము. (ప్రవేశము—ద్వారపాలకుఁడు కత్తితో

ద్వారపాలకుఁడు—(మాటిమాటికిఁ గునికిపాట్లుఁ బడుచు) ఆహా! స్వర్గమునకు వచ్చినను సవతిపోరు దప్పినది కాదనునట్లున్నది (యించుక నిద్రచేఁ దూఁగి) నల్లమందు పట్టుచేసినది కాదు. కనుక నే తెల్లనిగుఱ్ఱము నెక్కినట్లు తూలుచున్నాను. (మఱలక్రిందఁబడఁబోయి) చాలు నీనాట్యము సావకాశముగాఁ గూరుచుండి యేడ్చినమంచిది (ఆలోచించి) యెవరైన వచ్చెదరేమో! ఆ! యెవరును రారు (అనిభయముతోఁ గత్తినొఱలో నిమిడ్చికూరుచుండును) హర! హర! హర! గోవింద! గోవింద! శ్రీరామచంద్ర! (అని పెద్దపెట్టున నావులించి) (చిటికివేయుచు) నారాయణ! నారాయణ! నిద్రకాఁబోలు వచ్చుచున్నది! నిన్నటి యుత్సవమింతవఱకుఁ దెచ్చినది! నిద్రపోని బ్రదుకెందులకు? (అనియొకతుమ్ము తుమ్మి) చిరంజీవ! ఆఁ నేనేనా తమ్ముట

మఱచిపోయి యెవరో తుమ్మిరనుకొని చిరంజీవయని కూడ ననుకొంటిని. అయినను నిద్రచే నింతచేటు వాటిల్లినది. నన్ను దినమున కరువదిగడియలును నిద్రపొమ్మన్న నితరుల నిద్రపోనియ్యనంత పెద్దగుఱ్ఱుతో హాయిగా నిద్రపోదును. ఆ పాటిదాత యేఁడి? ఆవెఱ్ఱిబ్రహ్మ కుంభకర్ణునకుఁ దనకేదో యాతడునెత్తిమీఁద దేవతయని కాఁబోలును నారునెలలు నిద్రసులువుగా నిచ్చివేసినాఁడు నేనున్నానని యెఱుఁగడు గాఁబోలు. (అనికునికిపడి) యీతరకలనవాజు నాకబ్బినదేమి చెప్పుమా (ఆవులించి) ఏదియైనను నిద్రతో సమానముగాదు.

నిద్రయె ప్రాణాధారము । (అనియొకసారికునికి)
నిద్రయె లేకున్నజనుఁడు ♦ నీల్గుటనిజమే! । (పెద్దపెట్టుననావులించి)
నిద్రకొఱకె కాదశనం ।
పద్రమణుండెపుడువేళ్య ♦ భావలఁజేరున్ ॥

(అనికునికిపడి యట్లనేనిద్రపోవును)

(ద్వారపాలకుఁడు ప్రవేశించి) అరే! యేమిమర్యాదరా । యెంతరాజయోగమురా! తలక్రిందుగాఁ బదునాలుగువేల వత్సరములు తపమాచరించినను లభించని సింహాసన మట్టేదొరికినదిరా! ఇంతకు నతఁడెంతయో గొప్పవాఁడై యుండును లేకున్న రంభయంత సంతసముతోఁ జూచునా? (ఆలోచించి) కాదు కాని మనయూర్వశి వరుసఁజూడ వీనినొక యాటయాడించునట్లైదోఁచుచున్నది, పోనిమ్ము మనకెందులకు? యెవతెయెట్లు పోయినను మనకేమియు లాభము లేదుకదా! (పరికించి) ఓహో! ఇదిగో! యీనిర్భాగ్యుఁడు! కునుకుచున్నాఁడు? కానిమ్ము

నా సేవనాకాలమైనదికదా ! నీనిఁగొంచెమాడించియే పోదును గాక. (మఱియొకగొంతుతో) అరే! నందా! ఏమిదిదున్నపోతా!

నందు—(దద్దిరిల్లలేచి కత్తియనుకొని యొఱచేతఁబట్టుకొని) హా! మహాప్రభూ! క్షమించవలె ముసలివాఁడను! (అనిపడఁకఁదొడంగును)

2 వద్వార—(నవ్వి) తాతా ! నిద్రా ! నేను.

నందు—(పరికించి) ఆరి ! దొంగముండకొడుకా ! నీవఁటరా! గోపా ! యెవరో యనుకున్నాను ! నీవెప్పుడింతేకదా ! నిద్రబోవువారి లేపకూడదని యెఱుఁగవూ ?

గోప—తాతా! క్షమింపుము ! రాజువచ్చునేమో యని లేపితిని ! కాని తాతా రాత్రినేమైన మహాతాంబులఁ గాల్చితివాయేమి! అదియే మిగంచు పిల్లిలాగున్నావు ?

నందు—మఱల మొదలిడితివా యెకసక్కెములకు? యెవరినేనాయడిగినంతమాత్రముననే మహాతాంబులఁగాల్చుటా ?

గోపు—ఎవరినడిగితివిరా !

నందు—చెప్పనురాబాబు ! నీవందరితోఁజెప్పుదువు

గోపు—చెప్పనురా ! ఎవరిని ! ఆఁడుదానినేనా !

నందు—ఆఁడుదానిఁగాక మగవారి నడుగుదురా ! అందుకొఱకే నీతో జెప్పనంటిని.

గోపు—అదికాదురా ! నాట్యము జేయుదానినె యడిగితివా !

నందు—ఆఁ ! యెఱుఁగవఁటరా మన మేన—

గోపు—మేనత్తనే కోరితివిరా ?

నందు—మేనత్తనుగోరుటకు వెర్రిగొల్లఁడను కొంటివిరా నన్ను ?

గోపు—కాదురా ! నీవుమామవైన మేననాకత్తకాదా !

నందు—కాదామఱి? అదియా నీయర్థము? అవునురా యట్లుండా

గోపు—అయిన నేమన్నది?

నందు—ఏమనును ఎప్పటియట్లె సెలవిచ్చినది!

గోపు—అనఁగాఁ జావఁగొట్టినదా యేమిటి?

నందు—కొట్టునా? నేనునందుఁడనని యెఱుఁగదా?

గోపు—మఱియేమి చేసినది?

నందు—మొదలామురండ యింకొకఁకరి కొఱకేడ్చుచున్నది. యీనాఁడు కూడవనినది.

గోపు—సరిసరి. అందఱాలాగేడ్చుచున్నారా! బాగున్నది!

నందు—ఇఁకనెవరురా!

గోపు—ఇఁకనెవరు! మనయూర్వశి ముగ్గోరే!

నందు—అయ్యో అయ్యో! మనయింద్రుని నోటిలో మన్నుఁగొట్టె నా? యేమున్నది పాడుకాలమువచ్చినది: ఇందుచేతనే వెల యాంద్ర నమ్మఁగూడ దన్నాఁడు. కానిగోప! యెవరికొఱ కాయేడ్పు?

గోపు—మనయూరునకుఁ గ్రొత్తవాఁడగు నాయర్జునునికొఱకే!

నందు—ఆఁ! ఆ! ఆహాఆహా! ఏమిరా వానిభాగ్యము! ఏమిరా వా నిపస! టపాకాయలాగున పెరేల్మని పేలుచున్నది! ఆయుత్సవ ము జూచినప్పుడే యనుకొంటిని యేదో ముప్పువచ్చునని అబ్బా! యీదేవతలందరు నేమిమర్యాద జేసిరిరా! ఇఁకనెం దులకుఁగాళ్ళమీఁదఁ బడినారనినమ్మము.

గోపు—ఇదివేఁనా నీవుచూచినది. లోపలవానికర్ధసింహాసనమిచ్చియెవ డోపెద్దవేల్పువలెఁ బూజించిరి. యీనాట్యంపు ముగువలంద ఱుసాగిలిమ్రొక్కినారని నమ్మము. మనగురువుగారేమి పొ

డినాఁడురా ! అబ్బ ! తటపటలాఁడిపోయినవి శ్లోకములు ఉక్కుముక్కలు ! ఇంకొకరహస్యము వినుము. అతఁడేమో యతనితల్లికి మసయింద్రుఁడుగారి ప్రసాదమువలననే పుట్టినాఁడఁట కనుకఁ గొడుకఁట.

నందు—సరి ! సరి ! అంతరబొంతర కొడుకులు చాలమంది రాజ్యమునకై వచ్చెదరు కాఁబోలు ! దానికేమి మనవాఁడుగూడ నేమేనియిచ్చఁ జూపించుచున్నాఁడా లేకనపుంసకునివలె నున్నాఁడా?

గోపు—యేమో అదినాకుఁదెలియదుకాని మొన్నొకమాటవింటిని

నందు—ఎవరివిషయమై

గోపు—యీవిషయమై నీవిషయమైకూడను.

ందు—నావిషయమై యేమిటది ?

పు—ఇంకనువిప్పి చెప్పవలెనా ? నీకొఱకొకతె

దు—నాకొఱకే ! నాకొఱకే ! యెవతె ! చెప్పవు ? చెప్పవు ?

పు—చెప్పిన నాకేమిచ్చెదవు ?

దు—ఏమైననుసరే నేనేనీవెనుకఁ గుక్కవలె దిరుగుమన్నను దిరుగుదు. వేయునేల నేఁజచ్చి నీకడుపునఁ బుట్టుదును సరియా ? యిఁకఁజెప్పుము.

పు—కానిపేరు మఱచిపోతినిగా ! ఆఁ ఉండుముండుము మృ. మృ జ్ఞాపకము వచ్చినదికాదురా !

ందు—అయ్యో ! యేలాగుమఱి ! పోనినీవువర్ణించినచో నాకుశాగ్రబుద్ధితో గ్రహించెదను.

గోపు—వర్ణింపకేమి ? వినుము ఆపె మొగము నిక్కముగానమవసి చంద్రుఁడే !

నందు—అంత తెల్లగా నుండునురా ?

గోపు—దానికనులు నిక్కముగాఁ జేపకన్నులే !!

నందు—బాబో ! యెంతపెద్దవి !

గోపు—ఆవనితకాళ్లు బూడిదయనఁటి బొందలవలెఁ జెప్పనలవిగానంతఁ
తయుండును.

నందు—అయిన మిగుల సౌందర్యవతి యనుమాట !!

గోపు—వినుము. ఆపెనడుముచుట్టుగుడిశెవలె నేయుండి నడచునప్పుడు
చూడఁగన్నులుండవు.

నందు—ఇఁకఁ జెప్పనక్కఱయే లేదు. కానిమాటల విషయమై చెప్పి
తివి కావు.

గోపు—ఔనౌను. మఱచిపోతిని క్షమించుము. ఆకలకంఠి స్వరముపట్టి
కుండవలెఁ గడు శ్రావ్యముగాఁ బిల్లికూఁతకు మేనమామపోలి
కగానుండును.

నందు—అబ్బ ! నాకంఠస్వరముతోఁ గలియునన్నమాటయే !

గోపు—ఆమెనీకై చాలనేడ్చుచున్నదిరా ! నీవమరుఁడవై తివని గింజు
కొనుచున్నది.

నందు—సరి ! సరి ! అయినఁ దప్పేమి ? దీనజనసులభుఁడను నాకై
యింతవంతఁ జెందఁదగునా యామెపాపమెవతెయో చెప్పుము
జ్ఞాపకము వచ్చినదా ?

గోపు—ఆఁ ! వచ్చినదిరా !

నందు—ఆఁ జ్ఞాపకము వచ్చినదా బ్రతికించినది ! పొదలకడనే పొడ
గట్టినది. నాయనా చెప్పు. నాతండ్రి చెప్పుము.

గోపు—ఆఁ ! అంతతొందరయే ముందుము చెప్పెదను.

నన్ను—అబ్బ ! చెప్పవురా ? బాబు నీకొకనమస్కారము చేప్పవు ?
చెప్పవు ? (అని కాళ్లమీఁదఁబడును.)

గోపు— (లేవదీసి) ఓహో ! విన్నంత నేతొందరా !

నందు— చెప్పరా ! పేరు చెప్పరా ! పోనిమ్మింత యేడ్పించుట నీకు దగదు పోనిమ్మొకచూపుఁ జూచెదము కదాయని యడుగుచుంటిని

గోపు— ఉండుమటే. (దూరముగా జరుగును)

నందు— ఆహా ! ఆలాగునఁ జెప్పవలె లేకపోయిన నీబాధ పడలేను రా బాబూ !

గోపు— అప్పుడే బాధ మొదలు పెట్టినదిరా !

నందు— నాతండ్రివి కావు !

గోపు— ఇదిగో (అని పాఱిపోవుటకు వీలుజూచుకొని) వినుము

నందు— వినుచున్నాను

గోపు— మృత్యుదేవతరా (అని పాఱిపోవును)

నందు— ఆరిముండకొడుకా! చూడు నిన్నేమి చేయుదునో

(అని వెనుక నేపరుగెత్తును)

యవనిక జారును !

2 వ రంగము.

ప్రదేశము అర్జునాంతఃపురము

ప్రవేశము అర్జునుఁడు హంసతూలికోపవిష్టుండై

అర్జు— (ప్రక్కనున్న యుద్యానవనము పైజూడ్కి నిగిడించి)

లయగ్రాహి—

ఇమ్మృగవనంబునను ◆ దుమ్మెదలు రేఁగికడు ◆ జుమ్మనుచు

సూనములఁ ◆ దొమ్మిగను దూఱన్!

సమ్మదముగొల్వఁగుసు ♦ మమ్ములుజెలంగిభద ♦ నమ్ములను
క్రమ్మించిరు ♦ కొమ్మలవెలుంగఁ ।
గొమ్మలనుప్రాలిచిగు ♦ రమ్మదొరశంఖసుర ♦ వమ్మనఁగఁ
గోకిలర ♦ వమ్ములటఁజేయన్ ।
గమ్మవిఁబుతున్ గొలుచు ♦ నమ్మదగుబంటగువ ♦ సమ్ముదొర
పాంథవిర ♦ హామ్మనఁగవచ్చెఁ ॥ 2

ఆహా! వలరాజునకు ఋతురాజు బంటనిచెప్పుటలో నావంత యు సందియములేదు. ఏలయనిన

గీ॥ పుష్పవతులై భూజనుల్ ♦ పుష్పవతులఁ
బొందనాసలనీరిక ♦ లొందఁజేయుఁ
గాంచనసుమంబుఁగాంచద్రు ♦ క్పంచరీక
ములనుజెలకొమ్మకై ప్రాలఁ ♦ గొలుపుటరుదె? ॥ 3

అయినను విశ్చలచిత్తుల నిట్టివేమియుఁ జేయనేరవు. పుష్పసామీప్యంబుఁబోలెఁ బురుషసాన్నిధ్యంబు చంచలాలకలఁ గలంచకమానదు. మఱియును:—

గీ॥ అబలలనుమాటయేకాని ♦ యతివలెప్ప
డధికసాహసోపేతలై ♦ యలరుచుంద్రు
కాంతలకుఁబెరవానిపైఁ ♦ గాంక్షకలుగ
నేకలుగదుకలిగినచో ♦ నెరపితీరు ॥ 4

కనుకనే మనపెద్దలు వనితలనట్టిగట్టి కట్టుబాటులలోఁగట్టిపెట్టిరి (పరికించి) ఆహా! తూరుపుదెసఁదనచంద్రికాకరములు దారిఁజూఁపసరోవరంబులు కుముదంబులనుపేర హాగతులెత్త రాజురాఁగ యుక్తుండై బయలువెడలె? అయ్యో! యీపద్మినులు చంద్రుఁజూచిముఖము ముడిచినవేమిచెప్పుమా! జౌనాను దోషాకరులఁ

జూడ నేరికి సహ్యతఁ గలుగదు. అదియుఁగాక తల్లిం బట్టిన నీతనికింత కన్న నెక్కుడు మర్యాద జరుగునా? అల్లదిగో చంద్రబింబము,

(అంత నూర్వశి సర్వాలంకృతయై ప్రవేశించును.)

ఊర్వశి—(దూరముగాఁ బ్రవేశించి)

వనమయూరము—శీతకర ! యేటికిటు ◆ చిత్తముగలంపన్ ।
నాతిఁగుల మొందఁగ ధ ◆ నంజయుని మీఁదన్ ।
శాతశరముల్ బలెన ◆ సహ్యకిరణాళుల్ ।
భీతిఁ గొలుపంగఁ బర ◆ పింపఁగ దవేగన్ ॥

ఆహా ! చంద్రా ! నీకు దయ లేదు కదా. జాతినిఁ గరగించు నీశక్తి నా భూపాల చంద్రునిపై నించుక చూపి యాతని మనసు నన్నుఁ బొందునటులఁ గరంచ లేవు కదా ? ఛీ ! ఛీ ! విషమునకుఁ దోబుట్టువవైన నీకేటి దయ? ఆ మన్మథ హంతకుఁడు నీ మేనల్లుఁడగుటచే నీ గొనములన్నియుఁ బుణికి పుచ్చుకొనెను, మీఁకుఁ దోడు నీవసంతుఁడును బంటయి మెలంగుటకుఁ జేరె విరహిణుల బ్రతుక బద్ధమే! (పరికించి) నాకూఁతమిసంగీడఁడదుగో! ఆహా వానిరూపరేఖా విలాసంబు లెంత చూచినను దనవి దీరదు. ఇఁక నేఁ దడయఁజాల,

సీ॥ పల్కుబల్కున సుధ ◆ లొల్కు నీకులుకులా
నినిబల్కరించక ◆ నిలువఁగలనె? ।
నిద్దంపుటద్దాల ◆ కుదిరిక చెక్కుల
ముద్దిడ కేనువా ◆ పోవఁగలనె ? ।
రంగారుతళుకేరు ◆ రంగారు సుకుమారు
మేనిపై వ్రాలక ◆ మిడుకఁగలనె ? ।
మరుపీఠికిని సాటి ◆ యురము గల్గెడి మేటి
గుబ్బలఁ గ్రుచ్చక ◆ కుందఁగలనె ? ।

గీ॥ యలవసంతునకును లేని ♦ కులుకు సోయ।
గంబుగలుగు సీతనితోడ ♦ డంబుమీఱి।
యంగజక్రీడఁదేలక ♦ నిఁగిఁగనుచు।
వెంగలినయి నేభంగప ♦ డంగలాను? ॥ 6

అర్జు—(ఊర్వశిఁజూచి) ఓహో! నాతండ్రి యింద్రుని యింతియగు నూ
ర్వశి యిటువచ్చుచున్నది. ఈమె నాకుఁదల్లికదా!

ఊర్వ—(జేరంజని) రాకుమారా! క్షేమమా,

అర్జు—(లేచి) అమ్మా యీయున్న తాసనమధిష్ఠింతువుఁగాత! (తానున్న
పాన్పువదలి ప్రక్కనున్న మఱొకదానిపైఁ గూరుచుండును)

ఊర్వ—రాజా! రాకుమారుని యొద్ద మాకేటికి నీవునిందె వసింపుము.
(అని చిఱునవ్వునవ్వును)

అర్జు—(తలవంచికొని) తల్లియాజ్ఞ (పాన్పుచిట్టచివఱఁగూర్చుండును)

ఊర్వ—(తనలో) ఆహా! యిప్పుడుకదా నాకోరిక కొంతగొంతఁ దీర
నారంభించినది (కొంచెము దగ్గరకుజరిగి) (ప్రకాశముగా) భూ
పాలచంద్రా! నీవెప్పుడైన నన్నుఁ జూచితివా?

అర్జు—అమ్మా! చూడకేమి నిన్ను మాయమ్మయనికూడ నెఱుఁ
గుదును.

ఊర్వ—(తనలో) ఓహో! యీతని వారివేఱుగానున్నదే (ప్రకాశ
ముగా) సరే మాకులము?

అర్జు—కులము గంధర్వులనియు నెఱుఁగుదు.

ఊర్వ—సరి! సరి! నీవెఱుంగనిది యుండునా? మావారందఱిం దివ్య
సభలో నాట్యమొనరించుట నీవు చూచితివికదా?

అర్జు—చూడకేమి వారందఱమరులుకదా ప్రతిదినముఁ జూచుచుంటిని.

ఊర్వ—(తనలో) అయ్యో! నాప్రయత్నము నిష్ఫలమగునా? కాదు

కాదు ! అన్నిటికి నామాకుడేయున్నాఁడు. (ప్రకాశము) నవ మోహనాకార ! మీసభలలోనిట్టి నాట్యకాంతలుందురుకదా?

అర్జు—ఉండకేమియున్నారు.

ఊర్వ—(దగ్గఱకుజరిగి) సుందరాకార ! ఆసుందరులు బాగుందురా ! మేమే బాగుందుమా ? (గడ్డముబట్టుకొని) ఇంతసిగ్గేమిటి మాటోట్లయొద్దనా నీచమత్కారములు ?

అర్జు—(తనలో) ఈపెబుద్ధి వెడదారిఁ బట్టినట్లున్నది. ఏమిసేయుదునైన ధైర్యము వీడరాదు (ప్రకాశముగా) అమ్మా ! ఎవరియందము వారిది.

ఊర్వశి—సెబాష్! రాకుమారా (అని చెక్కుముద్దిడి) (తనలో) ఆహా! యీముద్దాయధరంబైననెడల నాయెడలుకడుధన్యంబౌఁగదా?

అర్జు—(తనలో) యీ ప్రేమయంతయు నన్ను నరకమునకుఁ ద్రోయును ద్యుమమేమో యని దలఁచుచున్నాను. ఇది పుత్రవాత్సల్యమైనయెడల బ్రతుకుదును. (అని ముఖముముడిచి దూరముగ దొలఁగును)

ఊర్వ—(ఇంచుక సమీపించి) రాకుమారా ! నీ చెక్కుముద్దిడినంత నేయెట్లుకందినదో ! (అని చెక్కుపైఁ జేయిపైచి తనలో) యిప్పుడు గదా నే ధన్యురాలనైతిని (ప్రకాశముగా) కులపతీ ! వేశ్యలన్న నెవరు ?

అర్జు—వేశ్యలనఁగ వెలయాండ్రు

ఊర్వ—అనఁగ ?

అర్జు— ఎవరుధనమిచ్చిన వారినేమగనిగాఁ జేకొనువారు.

ఊర్వ—అట్టివారలీ స్వర్గమునందునుండిరిసుమా

అర్జు—ఔను.

ఊర్వ—వారు మేమేనా ?

అర్జు—ఆఁ! గంధర్వులే (అని తలవంచుకొనును)

ఊర్వ—ఏమి తలవంచుకొనెదవేల వేశ్యలము మేమే!

అర్జు—(తనలో) ఆహా! రానురాను నన్ను గోతిలోనికిఁ ద్రోయుటయే సూచించుచున్నది. ఏమైనను ధైర్యమా! నన్ను విడకుము ధర్మమా! జాగ్రత్త. నన్ను వదలకుము (ప్రకాశముగా) అమ్మా! ఔను.

ఊర్వ—రాజచంద్రా! మీలోకవేశ్యలకువలె ధనముగావలెనా మాకు?

అర్జు—నాకుఁ దెలియదు.

ఊర్వ—అబ్బే! ధనమవసరము లేదు మనస్సే ప్రధానము. భూపాలతిలకా! నేనింద్రునకేమౌదునో యెఱుఁగుదువా?

అర్జు—అమ్మా? భార్యవు

ఊర్వ—అబ్బబ్బే! భార్యనుగాను.

అర్జు—(ఆశ్చర్యముతో) భార్యవుగావు?

ఊర్వ— గీ॥ అగ్నిసాక్షిగఁ బెండ్లాడి • నట్టియతివ ।
శచియె కాని నేఁగానువి • శాలనయన ! ।
కంతుకేళీవిశేషసం • గతులఁ దేల ।
నుంచుకొన్నట్టి వెలయాలి • యువిదగాని॥ 7

అర్జు— గీ॥ అమ్మ నీవెంత వెలయాలి • వైననమర ।
భర్తకు సతివిగానన • బాడిగాదు ।
అగ్నియఁటె సాక్షి దీనికో • యమ్మ; మనసె ।
ప్రప్రధానముసుమ్ము ప్ర • పంచమందు ॥ 8

ఊర్వ—సెబాసు! బాగుగా నుడివితివి! ఆమనసే మారినయెడల మావేశ్యలు| వేఱొకనిఁగూర్చుకొనవచ్చునా?

అర్జు—అమ్మా! ఈవృథావాగ్వాదమెందులకు?

ఊర్వ—ఇఁకనెట్లమ్మాయని నన్నుఁబిలచెదవు?

అర్జు—అయ్యో ! అట్లనెద వేటికి ?

ఊర్వ—నామన సేగాదా ప్రధానము ?

అర్జు—అయిన ?

ఊర్వ—ఇఁక నేనట్లు పిలువవలదనిన మానెదవుకదా ?

అర్జునుడు—

ఉ॥ ఆడఁగరాని యట్టినుడు ♦ లాడెద వెందులకిప్పుడమ్మరో ! ।
పాడియఁటమ్మ యమ్మయిని ♦ పల్కఁగవద్దని తెల్పఁబోవఁగాఁ ।
గ్గాఁడెసురాళికిన్ నృపతి ♦ కాలుచునాత నినీవుగూడుఁటే ।
నాఁడఁటెయమ్మరోయతఁడు ♦ నాదగురూరిమితఁడ్రి కాఁడఁటే ? 9

ఊర్వ—సుముఖీవృత్తము. సరి ! సరి ! రాజు ♦ సకారణమా ।
సురపతికీవు ♦ సుతుండవెటుల్ ।

అర్జు— అరరె ! యదేటి ♦ యబద్ధమెని ।
ర్జరపతినన్వె ♦ సఁగాంచెగదే. 10

ఊర్వ—(తనలో) అయ్యో! ఇఁక నాకోరిక నిష్ఫలమేనా? అమ్మాయను మాట మానుటకే యొల్లఁడు సన్నొల్లునా? అయినదైవము న్నాఁడుకదా ! నావెలయాలి తనపుఁటుక్కలన్నియుఁ జేయుదు.

ప్రకాశముగా)—

శశివదనవృత్తము—కనుమదెమింటన్ ।
ఘనముగనెండన్ ।
ననునినుఁడేఁచన్ ।
మనఁగఁగలానే ? ॥ 11

(చంద్రుఁ జూపును)

అర్జు— చిత్రపద-అమ్మ ! యిదేటికి భ్రాంతుల్ ।
నెమ్మదిఁగాంచుముమింటన్ ।

దమ్ముఁలతేఁడతఁడౌనె ? ।
యిమ్మగు చంద్రుఁడు కాఁడే ? ॥ 12

ఊర్వ—(శోకము సూచించుచు) చంద్రుఁడేనా యిట్టిపనిఁ జేయుట? నేనిఁక బ్రతుఁకఁగలనా ? నన్ను రక్షించు వారేరిక్కడ లేరా ?

అర్జు—ఈమె యేదోయొక ముప్పుఁదే నిశ్చయించుకొన్నది. ఏమైన ధైర్యము విడువరాదు.

(ప్రకాశముగా)

చ॥ అరయఁగ నేటికిట్టివిర ♦ హానలవేదన మొందనమ్మరో ।

ఊర్వ—ఉ॥ నిక్కము దాపనేల ధర ♦ ణీరమణా! నినుఁ గోరి నామనం।
బొక్కముగన్ స్మరాశుగము ♦ లోర్వక సొక్కుచు సోలుచుండెనీ ।
యక్కున నన్నుఁ జేర్చి మధు ♦ రాధరపానమనూనమానసటుల్ ।
మక్కువఁ జేయనిచ్చి శ్రమ ♦ మాయఁగఁ జేయఁగదే నరోత్తమా॥ 13

అర్జు—(చెవులమూసికొని)
హరి ! హరీ ! యేటిమాటలిటు ♦ లాడఁగనౌనె పుత్రుఁడై ననన్ ।
నరకమునందు ద్రోయుగమ ♦ నంబుమనంబున నెంచినావఁటే ।
మరులుకొనంగఁ బుత్రుఁడవె ♦ మాతరో! కన్నదెనీకుఁ జెప్పుమా॥ 14

ఊర్వ—మత్తకోకిల—
చాలుఁజాలుర యేటిమాటలు ♦ చక్కఁగాఁబలుకంగనో ।
దేలపుత్రుఁడవౌదు నాకిపు ♦ డింద్రుఁడేపతిగానిచో ।

అర్జు—నేలనీవతనిన్ద్యజింపఁగఁ ♦ నింతిమాతవు కావఁటే ? ।
జాలుఁబోవునె బంధపాశము ♦ సంగతున్ విడునంతనే ? ॥ 15

ఊర్వ—మత్తకోకిల—
రొక్కపున్ సతి కేటిబంధము ♦ రోషముంచక వేగమే ।
ప్రక్కకున్నను దీసి కౌఁగిలి ♦ రంజిలన్ సలుపంగదే ।

(అని తటాలునఁ గౌఁగలించుకొనును)

అర్జు—(తప్పించుకొని)

అక్కటా! యిది యేటిమక్కువ ♦ లమ్మరో వినుమిందుఁడే ।
యొక్కవాఁడె సుమీఁ బురూరవు ♦ నొప్పఁగూడితె కాదటే? ‖ 16
అట్టిచో నిపుడీవు నాకిఁక ♦ నమ్మవౌదువె యేమొకో ।
యిట్టినీచపుఁగోరికల్ నను ♦ నీవుకోరఁగఁబోకుమీ ।

ఊర్వ—పట్టిమాటలివేటివావులు ♦ స్వర్గమంచు నెఱుంగుమా ।

అర్జు—పట్టులిట్టివి పట్టఁబోకుమి ♦ స్వర్గమంచు నెఱుంగుదున్ ‖ 17

ఊర్వ—చ॥ అరసిన నిట్టులాడెదవ ♦ యా వినుమీ యిటు నేవినంగఁ జే ।
తురపిఁ జెలంగియంగనలు ♦ తోరముగాఁ దమకిష్టమైన యా ।
పురుషులతో సుఖంబులను ♦ బొందుదురంతియ కానివావులే ।
రర! యనుమానమానక ధ ♦ రారమణా! ననుఁగావరా త్వరన్ ‖ 18

(అని బలవంతముగా ముద్దుబెట్టుకొనఁబోవును)

ర్జు—(తప్పించుకొని దూరముననిల్చి)

గీ॥ స్వర్గమందున నిర్జర ♦ వర్గమునకుఁ ।
జెల్లుఁగాని యమ్మరో నాకుఁ ♦ జెల్లునటవె ? ।
ధరణియందునఁ బుట్టియు ♦ ధర్మమార్గ
మునుఁదొలఁగనౌనె ననుఁజూచి ♦ జనులునగరె? ‖ 19

ర్వ—ఓహో! భూలోకమందుననే ధర్మమంటివా మీవేశ్యల చర్యలనీవెఱుంగవు కాఁబోలు నేఁ జెప్పెద వినుము,

ఉ॥ ఒక్కనిఁ బ్రక్కఁ జేర్చి మఱి ♦ యొక్కని రమ్మని పల్కఁబంపివే ।
ఒక్కనివీథిలో నిలిపి ♦ యొక్కనితోఁ దనతల్లి మాటలాడఁగాఁ ।
దక్కుచుఁ బంపుడక్కరలు ♦ ధారుణినాయక ! మేదినీస్థలిన్ !
రొక్కపుకాంతలందఱు నిరూ ♦ పణ జేయఁగరాని జాణలే ! ‖ 20

(అనిబుగ్గపైఁ గొట్టి చిఱునవ్వునవ్వును)

అర్జు— (కాంచెముదూరముగఁ దొలంగి) నీవుచెప్పినట్లైయైనను మాలో
కమందలి వేశ్యలువావులెంచి మఱికవయుదురుకాని.

ఊర్వ—(అర్ధోక్తియందే) చాలుఁజాలు బాగుగాఁగనుంగొంటివి,

గీ॥ ధనమె ధవుఁడంచువాక్రుతి ◆ ధవుఁడువ్రాసె ।
ధవునిమార్గమొందుటసత్ప ◆ థంబుగాదె ? ।
ధనముతండ్రివిడిచిపుత్రు ◆ దవులతేదె ? ।
వావులిఁక నేటికో మాకుఁ ◆ బార్థివేంద్ర ! ॥ 21

అర్జు—హాయపచారము. భళిరె ! మాత! ◆ వరుఁడన మన ।
తలమొయుచే ◆ తనధనమును ॥

ఊర్వ— అటులనైన ◆ నమరపతియొ !
జటిసతికయి ◆ చనినగతియొ ॥
పడసియిపుడు ◆ వరునిగనిను ।
బడయవలయుఁ ◆ బలుకఁజనకు ॥ 22

(అనికౌఁగిలించుకొనఁ బోవును)

అర్జు—(తప్పించుకొని)
అలసగతి. కమలనయనాయిటుల ◆ గానిపనులన్ జే ।
తమునఁదలపంగఁగటు ◆ ధర్మమఁటెనీకుక ।

ఊర్వ— విరులసుకుమారనను ◆ వేఁపకత్వరఁగావా ।
దములుపిడిమోవినిము ◆ దంబుగను దెమ్మా ॥ 23

(తనకరంబున నాశ్లేషించును)

అర్జు—(తప్పించుకొని)

అలసగతి. అరయఁగని చేటిపను ♦ లమ్మవినుమాని।
ర్జరపతిప్రయారపులు ♦ రాణనినుఁగూడెన్।

ఊర్వ— సరిర! మొదలంటితివి ♦ చాలునిఁకనేలా?।
వరతనుఁడ! మాకెపుడు ♦ వావులవిలేవే!॥ 24

అర్జు— గీ॥ అమ్మ! మీకిటవావులు ♦ వమ్ములైన।
నేనరుండనుగానఁటె ♦ మానముగలు।
గంగవావులునేనింకఁ ♦ గానవలదె?।
తుచ్ఛసుఖములఁబొందియేఁ ♦ దులువఁగానె?॥ 25

అర్జు— గీ॥ తుచ్ఛసౌఖ్యములకొఁ తనంత ♦ నిచ్ఛయించి।
వచ్చుమచ్చికంటిని మఱి ♦ పణ్యవనిత।
నఖిలభావజక్రీడల ♦ నారితేరి!
నట్టిదాననన్నుఁగవయ ♦ నఘమునగునె?॥ 26

అనియుఁగాక

ఆ॥ వె॥ వావివరుసలంచు ♦ వాపోవుదూరక;
మేనయత్తఁగూడె ♦ మీదుబావ।
తల్లియైనతారఁ ♦ దవిలెమీదుకులపె।
ద్దయగుచంద్రుఁడేమి ♦ తప్పఁజెందె?॥ 27

అర్జు—అటులన్యాయముచేసిన వారలందఱుఁ బలుపాములఁబడినవారే॥
చంద్రునికిఁ గళలు గోఁలంతచాలదా?
ఆ॥ వె॥ చంద్రుఁగూడితార ♦ చక్కఁగాఁదిరిగెనా?।
యమరపతిఁ గలసియ ♦ హల్యఱాయి।
యన్యో; సీతఁగోరి ♦ యులదశకంఠుండు॥
కులముతోడఁదానుఁ ♦ గూలెఁగాదె?॥ 28

ఇట్టివారెందఱో యుండురుగాన నామాటమన్నించి నన్నువదలుఁ

ము నన్నేల నరకకూపంబునకుఁ ద్రోసెదవు ?

ఊర్వ—ఆ॥ వె॥ నరకకూపమంచు ♦ నిరసింపగానేల ।
స్వర్గమొందినట్టి ♦ వరగుణుఁడవు ।
వలపడంతిఁగూడ ♦ జెదరెదవేలరా ?
కౌఁగిలిచ్చిగావు ♦ వేగనన్ను ॥ 29

(అనిచేయిఁబట్టుకొనును)

ANDHRA ... ISHA NILAYAM

అర్జు—(వదలించుకొని)

ఆ॥ వె॥ వదలుమమ్మనన్ను ♦ పాదంబులిఁక నేల ? ।
వేశ్యవై ననీవు ♦ విదితముగను ।
మాతవౌదునిజము ♦ మఱపింపఁబోవునే ? ।
మ్రొక్కువాఁడమఱియు ♦ మ్రొక్కువాఁడ ॥ 30

(మ్రొక్కును)

ఊర్వ—బంధురవృత్తము—
అరయఁజుఱుకు పలుకులలరమనమా ♦ హా! యిటునాటఁగనీకగునా ?
నరగమరునికఱుకు శరములకునేఁ ♦ జాలఁగఁజాలనిఁకోసుగుణా !

అర్జునుఁడు—
మరువిశరములురువడిఁదఱగుటకున్ ♦ మాతరో ! నన్నడుగన్ దగునా ? !
నరకబిలమునరకసాఁరగమనమున్ ♦ నాకకటూతిరమున్ గనునా ? ॥ 31

ఊర్వ—(తనలో) అయ్యో ! నాబ్రతుకింతేనా ! నేనిటులమరుబారికగ్గ మైవిలపింపవలసిన దాననేనా ? ఎన్నియుక్తులఁబన్నినను వలలోఁ బడుటలేదు యేమిసేయుదు నిఁకనేవిధిక్కు. (ప్రకాశముగా)

వసుధావృత్తము—
విరహానలమున్ ।
మరగన్ దలమా ? ।

వరసారసుధా ।
ధరమిప్డిడుమా ? ॥ 32

(అనిబలవంతముగాఁ గౌఁగిలించుకొని యధరంబానఁబోవును)

అర్జు—(తప్పించుకొని కోపముతో)

ఉ॥ అమ్మరో ! నేనుసీకునౌక ♦ యర్థముఁజెప్పెద నాదరింపుమా ।
తమ్ములజేఁడుచల్లనయి ♦ ధారుణిపై బడినట్టిసుధాకరుం ।
డిమ్మహిమచ్చమాపినను ♦ నేనెప్పుడున్ బరకాంతఁగోర,ని ।
క్కమ్మగమాతవై నినుఁ ♦ గన్నులఁజూడనుజూడఁజూడనే ॥ 33

ఊర్వశి—

మ॥ సరిరా! బాగుగఁబల్కితౌర! సుగుణా ♦ సంతోషమయ్యెంజుమీ
విరహాగ్నిందపియించుకాంత మఱియున్ ♦ వేశ్యాలలామంబుని ।
ర్జరభామామణి నాపయిన్ దమరికై ♦ చావన్నశంకింపకే ।
స్థిరమైయుండిననన్నువీఁడిననినున్ ♦ ఛీయంచు దూషింపరే? ॥ 34

అర్జు—గీ॥ అమ్మ! యెన్ని దూషణముల ♦ కైన నేను ।
బడుదుఁగాని తల్లులతోడఁ ♦ బరమతుచ్ఛ ।
మైనయంగజక్రీడల ♦ నందిధరణి ।
బ్రతుకలేనిఁకఁగరుణతో ♦ వదలుమమ్మ ! ॥ 35

ఊర్వ— నన్నుఁగవయలేవా ! నన్నుగవయలేవా ?

అర్జు— అమ్మ ! అట్టిపాపమొడిఁగట్టుకొనలేను.

ఊర్వ— ఛీ ! ఛీ ! నపుంసకా !

గీ॥ కోరివచ్చినవేశ్యను ♦ గోర్కులూరఁ ।
దవులనేరనియోరిపా ♦ తకవతంస ? ।
యిలనపుంసకుఁడవయియ ♦ హీనదీన ।
మానవమానిమానినివలె ♦ మనలెదీవు ॥ 36

(నిష్క్రమించును)

అర్జు— గీ॥ పరలతాంగులతోఁ గూడి ♦ పాపమొందు!
కన్నధరనపుంసకుఁడయి ♦ యున్నమేలు ।
తల్లులనుబొంది యెంతో పా ♦ తకుఁడయి చెడు ।
కన్నఁబ్రాణముల్ వీడుట ♦ కరము మేలు ।

ఆహా! యీ వేశ్యల వృత్తములు కడుంగడు నాశ్చర్యకరంబులు:

శా॥ వీరల్ మోహము జెంది రేనిమునులన్ ♦ వింతౌనటుల్దుష్టసం ।
సారాంభోనిధిముంపఁగాఁగలరు మో ♦ సంబుల్ కడుఞ్జేయుచున్ ।
మారుం బారికినగ్గమాపురుషులన్ ♦ మన్నించి వారిన్ దుదన్ ।
ఘోరంబైనదరిద్రదేవతలఁగాఁ ♦ గుందింపరే? ధారుణిన్ ॥ 38

కనుక నే!

గీ॥ ధర్మమనుతీవనఱకుసా ♦ ధనమటంచుఁ ।
బాపరూపంబుజూపించు ♦ ద్వారమనుచుఁ!
గష్టములనుమనఁబోన్స్వరా ♦ క్షసియటంచుఁ ।
జెప్పనొప్పనుదొక్కంపు ♦ జేడె నెపుడు ।

యవనికజారును.

ఇది చతుర్థాంకము.

[library stamp]

ఓమ్

శుభమస్తు.

పాశుపతార్జునము.

పంచమాంకము.

1వ రంగము

ప్రదేశము–స్వర్గపురము బయలు

ప్రవేశము–గోపుఁడు.

గోపుఁడు–ఈసారి యెంత యొక్కటెబ్బతో లఘక్కని పడి, పోరుసైన్యపు బలమేమున్నది. గాడిదిగ్రుడ్డు! అంతయు నామహానుభావునిదే!! పోనిమ్ము నాకేటికి? ఎవరిదియో యొకరిది. ఏదియైనను మా దేవతలకు గొంచెము గ్రహములపాటు బాగున్నది. మొదట నెన్నిదెబ్బల తినిరిరా! దెబ్బదెబ్బకు నొబ్బట్టుముక్క నోటిలో నుండి జాఱిపడినట్లు కడుపులోని ప్రేగుల వెడలఁ గ్రక్కిన వార లేకాదా? వారమ్మకడుపు చల్లగా వారంద అమరులైనందున బ్రతికిరి. (పరికించి) వాఁడుగో మన నిర్భాగ్య దామోదర చక్రవర్తియగు నందద్వారపాలక తిలకుఁడు! వీనినాడించెదగాక

నందు–(ప్రవేశించి) వెఱ్ఱిముండ కొడుకులలో నొకటవరకము మీఁదఁ బడిన వేశ్యకాంతను వదలిన నిర్భాగ్యుఁడీతఁడొక్కఁడే! ఆపె నన్నే యడగినచో నింత చిక్కులు బెట్టుదునా ముద్దులమాట వలె నాదరించనూ? పోనిమ్ము నరకీటముల కేమి తెలియును సురలోక వేశ్యలపస (పరికించి) అదిగో! వెంకిదిప్పకాయ తిమ్మ

న్నాచార్యుఁడుగాఁడగు గోపుఁడు. మొన్ననాఁడు మృత్యుదేవతను జూపించిన వాఁడీతఁడేకాఁడా! రానీ యేమిచేయుదునో?

(అనికూర్చుండును)

గోపు- (సమీపించి) తాతా! నమస్కారము

నందు-(కోపముతోఁ దటాలున లేచి) దంతభగ్నమస్తు! చింతాభివృద్ధిరస్తు. స్త్రీలచేఁ దన్నులుసిద్ధిరస్తు నాచేతఁదిట్టులు సిద్ధిరస్తు యథాప్రకారసిద్ధిరస్తు

గోపు- తథాస్తు.

నందు- ఛీ నీతోమాట్లాడను పో!

గోపు- తాతా! కోపమా! నీకొకచిత్రము జెప్పెదను.

నందు- మృత్యుదేవతయేనా?

గోపు- అబ్బే మనయూర్వశిమొన్న

నందు-అదినాకక్కఱలేదు నేవిన్నాను.

గోపు- అయిన నిన్నసభలో నేమిజరిగినదో నీవు వింటివా?

నందు-వినలేదు,

గోపు- అయిన వినుమట్లాయూర్వశి శపించిన తరువాత నింద్రుఁడు మాను మహానుభావుని ధైర్యమునకు ధర్మశీలతకుమెచ్చి యీనపుంసకత్వము ముందజ్ఞాత వాసములో మాత్రముండునని వరమిచ్చెను

నందు-సరి సరి, తరువాత.

గోపు- తరువాత మన దేవతులందఱాతనిఁ దమ శత్రువులనిగ్రహించుమని బహుభంగుల వేఁడికొనిరి. వాఁడు నియ్యకొని యీదినముననే బయల్దేర నిశ్చయించుకొన్నాఁడు. అదియేయీసందడియంతయు

నందు-బాగాయున్నది (తలయూచి) గోపా! యుద్ధమన్ననేమిటో యెఱుఁగుదువానీవు?

గోపు- ఎఱుఁగకేమిరా! సాధారణముగా నిద్దరు జేరుదురు.

నందు-ఆపైని?

గోప- అపైని నేమున్నది? సమీపించిన దంతయునూయము జేయుట యే

నందు- అనఁగ?

గోపు- అనఁగ నేమున్నది? గోతిలో నూరక పడవైచుకొనుటే

నందు- ఎక్కడిగోతిలో

గోపు- ముక్కుక్రిందగోతిలో!

నందు- అనఁగ మ్రింగుటయనియా?

గోపు- మ్రింగకపోయిన నెట్లుమాయమగును?

నందు- చంపరా?

గోపు- అబ్బే! చంపరు.

నందు- చంపకున్న నెట్లు?

గోపు- ఊరక నోటిలోవైచుకొనుట.

నందు- వేనిని?

గోపు- గారిముక్కలను

నందు- ఆరిదొంగముండాకొడకా! యుద్ధములో గారిముక్క లెక్కడివి

బ్రాహ్మణార్థమనుకొంటివా యేమి?

గోపు- బ్రాహ్మణార్థము కాక నీకు నాకు యుద్ధముగూడనా?

నందు- ఇదియా నీవెఱిగిన యుద్ధము

గోపు- నీకేకాదు మనవారందఱికింతే పద పద.

(నిష్క్రమణము)

2 వరంగము.

ప్రదేశము — సముద్రతీరము

ప్రవేశము — అర్జునమాతలులు రథారూఢులై

మాతలి.- ఆహా! యీతోయధిం జూడుము.

శా॥ వాతోద్ధూతమహోన్నతోగ్రచటుల ♦ ప్రాగ్రభ్రకల్లోలసం
ఘాతోద్ఘాతముచేత నాతతగతిన్ ♦ గట్టంతయార్వన్ భవ
ద్ధేతివ్రాతము తీవ్రమైతగులఁగా ♦ నిందుండఁగా లేనియా
భీతా రాతుల రోదనల్ తెలిపిడిన్ ♦ భీభత్స! భీభత్సమై॥

అర్జు — మాతలీ! యిదియేనా వారుండుతలము! అహా! ఇఁక జాగుసేయ నేల కాలకేయాదులఁ గాలుగేహమునకుఁ బంపుకాలము వచ్చినది. దానినే యియ్యుదధియుఁ దత్తటీఘటిత నీరకణములను బుష్పవితానమట్లు తన్నెంతయు బాధించు రాక్షసాధములఁ జంప నేతెంచు మనలకై యొసంగి సూచించె. మఱియుఁ దన్ని యసురులు ప్రక్కలోని బాకులై నొప్పింప రక్షింపరో యనునట్లో యోంకారనాదముతోఁ దల్లడిల్లుచుండె. ఇఁకఁ దడయనేల?

మాతలి.- కుమారా!

మ॥ అదె వారుండు ప్రదేశమచ్చట నెను ♦ మ్మారాక్షసుల్లెక్కకున్
బదియార్లక్షలుగాఁగ నుండిరిటనె ♦ వ్వారైన వారిన్ గలం
పఁదలం బేరివదిలంబు సుమ్మసులభ ♦ ప్రాయుల్వరెక్క జూచుటో
ప్పదు వేఱొక్కటిగాక పాశుపతమున్ ♦ బ్రార్థించు మా పార్థివా!

అర్జు — (ఉత్సాహముతో) మాతలీ! వారినిప్పుడ నిర్జించి నిర్జరులకమితానందముఁ గూర్చెదఁగాక నీవనిన పాశుపతమె వీరిపై బడకు లాగుఁగాక!

(అని పాశుపతమును సంధించి)

గీ॥ దివ్యబాణతతులనెల్లను ♦ దివ్యమైన
పాశుపతము! నామీఁదఁగ్ర ♦ పం జెలంగి
యమరకంటకులగు వీరి ♦ నాహవభువిఁ
దెమ్మనే వీరి సమయింతు ♦ దివిజులలర॥ 3

(తెరలో గలకలము)

మాత— [పరికించి)

గీ॥ అల్లదేకను పాశుప ♦ తాస్త్రమసుర
పురములెల్ల నీవాఁడితూ ♦ పులకునగ్గ
లంబుసేయఁజొచ్చెనిఁకము ♦ దంబుజెంది
చంపుమయ్య వేవారిని ♦ ర్జరులు జెలఁగ॥ 4

అర్జు—మాతలీ! యిదేచూడుము వారచ్చటఁ గుమిగూడి రింక వేగము
గా వారిపై పురకు రథముఁ దోలుము.

(నేపద్యమున)

శా॥ ఓరీమానవ కీటకా! యిటులరా ♦ నొప్పైన నీకింకమా
క్రూ రాస్త్రాళిననోర్వఁగాదరము! నీ ♦ కున్ నిన్నుఁబుట్టించు నా
నీరేజోద్భవుకైన? నిప్పుడును ♦ మన్నింపన్ దయన్ జూతుమీ
ప్రారంభంబులుమానిపొమ్ము ♦ భవదస్త్రాళుల్ మముల్ దాకునే?

(తరువాతఁబెద్ద కలకలము)

ర్జు— (విని)

ఉ॥ కాఋలఁ బేలనేల నిఁక ♦ గాండివముక్తశరాళిమిమ్ములన్
గాఁటియబెట్టకున్నె? సుర ♦ కంటకులార! కనన్ భయంబునన్
బాఱిచనంగనే విడుతు ♦ మాకిఁక నేల యటంచు నాజిలో
నాఱడిపోక సుస్థిరత ♦ నాగుఁడు జూతురుయుద్ధపద్ధతుల్॥

మాతలి! వేవేగ రథమువారిపైఁ బఱపింపుము.

మాతలి—చిత్తము అని రథముతో నిష్క్రమింతురు.

(వెంటనేయిద్దరు రాక్షసులు ప్రవేశింతురు)

1 వరా!—ఓరిబాబో! చిచ్చులపిడుగు (వెనుకనొకబాణము దగులుట సూచించి) అమ్మొ చచ్చితివిరా! మృత్యుదేవి కోరలుగూడఁజూచితిఁగాని యింతబెడిదముగా లేవు.

2వ రా—బాణపుదెబ్బలఁదిని తన పెద్దకడుపు నాడజేయుచు ఓరీ! దంభా యీదెబ్బలబ్బ మాయబ్బఁగ్రిందకు దింపుచున్నవిరా?

దంభు—ఓరీ లంబోదరా! ఒకసారియముఁడు నన్నుఁగఱచెఁగాని యీబాణమంత బాధఁగల్గింప లేదు. వీడెవఁడో ఛండశాసనుఁడురా?

లంబో—(తనబొజ్జెగురనెగురుచు) ఓరిబాబో! యీసందడిలో మనవారందఱుగోవిందంగొట్టునట్లు గనఁబడుచున్నది. మంటలు మిన్నుమన్ను గప్పివేసినది చచ్చితిమిరా పద! పద!

దంభు—ఔనౌనుబాబో! యీసందడిలోఁ బాఱిపోదుమురారా!

లంబో—హర ! హర ! ఎట్టిపాపపు దినములు వచ్చినవిరా మనకు గాడెక్రిందఁబందికొక్కులవలెఁ దినితిని నిగనిగలాడు బొజ్జలతో మనవారందఱు గజ్జెపెండలనువలె మాడిపోయినారురా! గ్రహచారమిట్లు వచ్చిన దేమిసేయుదము.

దంభు—అబ్బబ్బ! యీదుఃఖమూరక నాహృదయములోఁ జీమమిరపకాయదినినట్టు చెఱ్ఱుమని మండిపోవుచున్నదిరా!

లంబో—అబ్బబ్బ! యీబొజ్జతో నెంతమందిని నిట్టేయని పడగొట్టితిరా? ఎంతప్రారబ్ధంవచ్చినదిరా నాబొజ్జకు.

దంభు—ఓరి! గరిశపాణకవలె నుండునీబొజ్జతో యుద్ధముగూడ జేసితివిరా?

లంభు—ఏమిరా! అలాయనుదువు. దాకవలె నున్న నానోరు దెఱచినను మాకుంభకర్ణుడు మామకువలె నెందఱో సురలు చీమలునీగలు లోనికి బోయెడివారు. అదియుఁగాక వారేనన్నుఁగొట్టినను నేను మీఁదబడుటచే వారే నలిగి యట్టేపోయెడువారు ఎందులకవి యన్నియుఁ బోయినవి. కానిముండాకాలమువచ్చినది. (పరికించి) ఓరిబాబో యిదేమిటిరో భూమ్యాకాశంబులు గటికి చీకటి నిండుచున్నది.

దంభు—ఏమియులేదు! మనవారలాతపై న్విసెచిన మహాంధకాగాస్త్రము. రమ్ము రమ్మీ సందడిలో నొకచీపురపుల్ల యైనను జాలుమన ప్రాణములు దీయుటకు.

లంభో—ఔనౌను. సరేసరే పద! పద!

(నిష్క్రమించును)

(వెంటనే యర్జునమాతలులు రథారూఢులై ప్రవేశింతురు)

మాతలి (భయార్తుఁడై)

చ॥ అధికజవంపు దేరునకు • నయ్యయొ! క్రోధవిరోధిచర్యనే
విధమునఁజూడ దారికను • పించదు నీవెట్టులైన నన్నునీ
యధమతమంబువాపియగ • తాసునిఁజేసి నరాశనాళినే
విధివధియింతు వ్రోసుమివి • వేకధురీణ విచారణోచ్ఛ్రణా॥ 9

అర్జు—ఉ॥ మాతలి! యేటికీ వెఱపు • మచ్చరరాజిని మత్సరాసుర
వ్రాతము నిప్పుజేయమని • పట్టణమేగఁగ వేగఁజేతునా
చేతలుకన్నులారఁగని • చేతమునందున మోదమందుచున్
జూతువుగాత మీతమము • సూర్యశరంబున మాయఁజేయనే?

మాతలి—కుమారా! కన్నుల వెనుకంతయుఁగానరాకుండ నీతమోరాశి

లుగప్పివైవ నేనీరథమెట్లు తోలుదు. పూర్వపు దేవాసుర యు
ద్ధములో నుండగా నిట్టి విచిత్రాంధకార మెప్పుడుఁగన లేదు. ర
క్షింపుము రక్షింపుము.

అర్జు- సారథీ! వెఱవనేటికి? చూడుమీ సూర్యాస్త్రము.

(అని బాణము వేయ జీకటి పోవును)

మాత- (సంతోషముతో) అమ్మ! బ్రతికితినిప్పుడు చూడు నారథచోదక
సామర్థ్యము,నీబాణములకన్ననతివేగముగాఁబోవునట్లుతోలుదును
(అని తోలును)

అర్జు—మాతలీ ! మాతలీ !చూడుచూడుమీ.

గీ॥ కౌతుసవతంసులెల్లరు ♦ రహిఁజెలంగి !
యెదురుజూచుచుఁగాఁజులు ♦ వదరుచుండ్రి !
తోలుమటువైపుమనరథ ♦ మాలమునకు !
వారిసమయింతుదివ్యాస్త్ర ♦ వరములేసి ॥ 9

మాతలి—చిత్తము. (నిష్క్రమణము)

(వెంటనే దంభలంబోదరులు ప్రవేశింతురు)

లంబో—అయ్యో ! అయ్యో చచ్చితిమిక నేమున్నది. (అనియేడ్చును)

దంభు—మనపనియైనది. హర ! హర! యిండ్లుకాలునప్పుడు బుగ్గియగు
చూ తెలుకలవలె మాడుచుంటిమిరో మామయ్యా (ఏడ్చును)

లంబో—ఎంతపని వచ్చినదిరా యల్లుఁడా (ఏడ్చును)

దంభు—నీబొజ్జకెంతపోటురా మామయ్యా. (ఏడ్చును)

లంబో—ఎంతమందిని దినినదిరా యీబొజ్జ యల్లుఁడా (ఏడ్చును)

దంభు—ఊరబందిలా గుండువాఁడవుగదరా మామయ్యా (ఏడ్చును)

లంబో—నక్కపోతువలె నెన్నిశవములఁ దినెడివాఁడవురా అల్లుఁడా !

దంభు—చక్కెర కడ్డీలవలె నరులజప్పరించువాఁడవురా! మామయ్యా!

లంబో—చెఱకుగానుగలోఁబెట్టి మనుజులరక్తము బల్పసందుగాఁడీయు
వాఁడవుగదరా ! అల్లుఁడా (ఏడ్చును)

దంభు—మునులతలకాయలు కోడితలలవలె బెఱికితినువాఁడవురా మా
మయ్యా ! (ఏడ్చును)

లంబో—ఆపండుగదినములు పోయినవిరా అల్లుఁడా(ఏడ్చును)

దంభు—మనకు గతియింతేరా మామయ్యా

(అనిఏడ్చుచుబోవుదురు)

(యవనికజాఱును)

—2 వరంగము—

ప్రదేశము—ఆయుద్ధభూమియే- ప్రవేశము-అర్జునుఁడు ఇంద్రుఁడుబృహ
స్పతి నారదుఁడు వరుణుఁడు.

అర్జు—మీావిధేయుఁడనగు నన్నునిట్లు స్తుతింపనగునా !

బృహస్పతి—కుమారా ! ఇది పొగడ్తకాదు సుగుణనిరూపణము ముఖ
స్తుతియగునా ! ఇట్టిమనస్థైర్యము దైవభక్తి సత్యపాలనవీని
నన్నిటికన్న నెక్కుడునద్దియనిన.

గీ॥ కోరివచ్చిపైఁబట్టినట్టి ♦ వారసతినె !
పరలతాంగియనివదలి ♦ తరయనీవు ।
ధరణిఁబరదారఁగూడఁబా ♦ తకమటంచు ।
బోధఁజేసితహాహా ! యో ♦ పుణ్యచరిత !

ఇట్టి యగణ్యములైన సద్గుణములుంటచే నిన్ను స్తోత్రములు జేసి
నను మాకుఁదప్పులేదు.

వరు—పాండవమధ్యమా ! నేనొక్కటి విన్నవించెద

గీ॥ సురలకునజేయులైనయ ♦ సురవరులను ।
నోడబుచ్చి దేవతలకు ♦ వేడుకంద ।

జేయనీసుగుణగణమె ◆ చెప్పవలెను ! ।
మఱియుఁబాశుపతమునొందు ◆ మనుజులుండ్రె ? ‖ 11

నార—అర్జునా ! మూఁడులోకములకు మార్గదర్శకుఁడవైతివి !

గీ॥ దేవతార్తినిబాపి ద ◆ యావతంసుఁ ।
డైతిపరసతీవిముఖత్వ ◆ మందిశౌచ ।
యుక్తుఁడవయితివిసత్యవా ◆ గ్వ్యక్తి మొకటి ।
నుండియుండెనీకంటెఁబు ◆ ణ్యుండెవండు? ‖ 12

నీయట్టివానికెందును శుభంబొసఁగూడుచునేయుండును.

ఇంద్రు—కుమారా ! ఇఁక నేవేనిఁగావలయు నెడలఁ గోరుమొసంగుటకు దేవతలందఱతి కుతూహలులైయున్నారు.

అర్జునుఁడు—

చ॥ కరమరుదైనప్రేమునన ◆ ఖర్వసుపర్వవతంసులున్ బ్రభా ।
కరసమబాణముల్ తమరి ◆ కంటెబలాఢ్యునిఁ జేయనిచ్చిభా ।
సురవరదీవనల్సలుపు ◆ చున్ననుమన్ననఁ జేయుచుండఁగా !
వరములువేఱనున్నవెక్కు ◆ పారసపూరితులార కోరఁగా ‖ 13

అయినను

మంగళమహాశ్రీవృత్తము.

దేశజనకంటకుల ◆ తేఁటడఁగధర్మమెట ◆ దివ్యముగఁదేజరిలఁగాస ‖
ర్వేశకృపచేతఁగడు ◆ నింపుగనువర్షము మ ◆ హీస్థలిసుకాలగతిఁగాఁగ౯ ।
రాశులుధనంబులెట ◆ రమ్యముగనుండగ ధ ◆ రావరులుప్రాజకవులున్ దా
రాశశిరవుల్వాలెఁది ◆ రంబుగజగంబునను ◆ రంజిలుచుఁ గ్రాలుదురుగాతన్ ‖

ఇంద్రాదులు—తథాస్తు తథాస్తు.

(నిష్క్రమణము)

గద్య.

శ్రీమద్గాడేపల్లివంశ సల్లలిత పల్లవిత మల్లికావల్లీఫుల్లకుసు
మానుపమానపవిత్ర భారద్వాజసగోత్రా సమానానుభ
వైక బ్రహ్మవిద్యాధురంధర వేంకటశాస్త్రిపు
త్రమిత్రానందదాయ సుజనవిధేయసూ
ర్యనారాయణాభిధేయ విరచిత
పాశుపతార్జుననాటకము
పంచమాంకముతో
సంపూర్ణము.

శ్రీశ్రీశ్రీ

SREE VEMANA ANDHRA BHASHA NILAYAM

కీర్తనలు.

1 పేజి-8 లయిను. పరజురాగం-ఆదితాళం.

యిం॥ గురువర యీరు కష్టంబులు దొరకొనే, దగగను తెకి నరయుడు
వడిగన్ ॥ గు ॥

హరి హరి భరియింపగ నెటులోపుదు । దురితపుదనుజుల
దుడుకులకున్॥

గు॥ ఆపద లెంతటివారికి దప్పవు। నోపగవలయును నోరిమితో।
పాపము పండిన పరిణతి చెందును। పలుగాకుల కదిఫలితము
గా। డెందము గందబురందర గుందకు। మిందుధరుని గృపనిది
దొలగున్ ॥

నా॥ గాలము జక్రము గతిదిరుగుటచే। గానగనగు సుఖగతులు
మరిన్। శూలియుగాక తగిసోలియుడాగెరు! నేలను జింతిల
జాలునికన్ ॥ కా ॥

వరు॥ పుణ్యానదంబులు బూడ్చెను గాల్చెను। పురవరములు కడు
పూనికతో। పూపల నెల్లను పాపమునకపెను। కూపంబుల
బడగూల్చెనికన్।

ఆపదలకు నెటులోపగ వలయునో। కాపాడగదగుకడువడిన్ ॥పు

5 పేజి 13 లయిను హిందూస్థానీతోడి-రూపకంతాళం.

యింద్రాకు॥ హాఈవిధి నేనెటుసైతున్ ॥ హా ॥

సతిసుతులవిడి। సతమువనినిబడి। మతిని నడలవలసెన్॥హా॥
నీడగుమేడల। జోడగుచేడెల। పీడిబారగవలసెన్ ॥ హా ॥ ఈ ॥
యెన్నడీ శూరమునమూ। నేలగా గలుగునో। నెగులనోగలనా
యేమూ ॥ హా ॥ ఈ ॥

312 పేజీ 4 లయిను అమీరుకళ్యాణి-ఆదితాళం.

పీ॥ యెంతో యింత సూశినావా। యేమిరా యారా
॥ యిద్ది ॥యెం॥

పంతముతో బేసనోళ్ళ బాసా వేసాలు ॥ జుట్టునిమురుకుంట్టుతిం
టుతిట్టు రాజేరు । వట్టిపట్టు రట్టుగోల కొట్టుకుంటారో ॥ రాజులం
టోరోరి యింటిలూరకొంటారు । రాచ్చసూలరీతిబోరివచ్చిచో
సూడు ॥ యెం ॥ ౨

4-17- పేజీ 10 లయిను హిందూస్థానిబైరవి-రూపక తాళం-

అర్జునుడు కాంతరో నినుచాసి నిలువ । గలవెలలనా ॥ చింతనొండ
నేల నత్తుశివ్రుదయపలనా ॥ కా ॥ బంతముతో బాశుపతము
బడిశివడిగనా । బగతుల విగతుల జేయక బాధిఁ పుండనా ॥ కా ॥

ద్రౌప ॥ మీరలట్టి దిట్టలగుటమే నెరుంగనా ।
సూకులను చే । కూరుసుఖను చూచుచుండనా ॥ మీ ॥ ॥
గోలనగుట నిట్టులంట్టి గూరిమితో నా ।
కాలగళుడు నేలు గరుణగర్వ మెడలగన్ ॥ మీ ॥

5-37- పేజీ 9 లయిను హిందూస్థానీతోడి-ఆది తాళం.

అర్జునుడు ॥ పాహిశివా శంకరా । మాం ॥ పా ॥
నేరక నే చేయు । కూ్రరము సైచియ । సామతి బ్రోవ రారా
దేవ దేవ ॥ పా ॥ హి ॥ ౧ ॥
హరిహాయులైనా నిన్నరయగ నేరారు । క్రూరుండ నిం నెన్న
నేరనినరుండ ॥ పా ॥ ౨ ॥
అణువాదిగా జేగ । మంత్రా నీవేగాద । దెలియఁ దలకొంటి ।
దేవా నేనిం నోంటి ॥ పా ॥ హి ॥ ౩ ॥

6-44-20 లయిను శివకాంబోజిరాగం_అదితాళం.

ద్వారి ॥ సంతోషమాయెను । సఖియనా చిత్తామెమో ॥ సం ॥
యింతి యీవింత గనుమూ । చెంతా నేమనుము ॥ సం ॥
కలువల రేనినేలు । కనసీసుఖంబునా । కామవిజితాకారుడే ।

కామినీజూడు ॥ కామ ॥ సం ॥
వంతముతో డావిధి । సంతసమొందివడి । యింతివీనీశ్రృజించేనే
॥ కామి ॥ సం ॥
కనులకు పండువై । కానవచ్చెనునేడు ! కంధరానిభగాత్రుడే ।
కామి ॥ సం ॥
ఆచిన్నలావన్నె। లాచేన్నులామిన్నా । లానెన్నెనెవాడోపునే॥
యింతిరో చూడూ ॥ సం ॥

7-51 పేజి-10 లయిను జాంగలారాగం-అటతాళం.

మారుడా గరుడాసనుని కుమారుడా ఖలుడా । ననునేచకురజడుడా
॥ మా ॥ ౧ ॥
క్రూరుడా గేరడములనునిక । వీడరా నలుడా । వీడ । యిదిమేలే
చెంచెలుడా ॥ ౨ ॥
ౘందమాయి । చందముగనను । గుందశేయగను । గుంద । వాని
పొందుగోరగను ॥ 3 ॥
యిందుడా నీవిందుడాయగ । నిందబొందెదురా । నింద। నీకొం
దుకిది విడరా ॥ యిం ॥ 4 ॥
హారువిదల । మట్టితివి వాగురు । దరుణిబట్టితివీ దరుణి ॥ జాలి
వ్యథలముట్టితివీ ॥ యిం ॥ 5 ॥

8-67 పేజి 14 లయిను మలయమారుతంరాగం-అదితాళం

ద్దునూడు॥ పుత్రునితోడదు రోక్తులు బలుకుట । పూబోడిరోదగునా ॥
నరులకీగాత్రము వతమగునా । నీతినిపిడన్ । పాతకముగడున్।
ఖ్యాతినిజడగూడున్ । దరుణిదన ॥ ఖ్యా ॥
శర్వా॥ వావివర్తనము । లరయగ । నిలవెల । యాలులకునుగలవా।
దేవవనితలకును నిదేద్రోవా । గలయగ మంమ్మున్ నిలయజ
నంమ్మున్ । జలుపరె పితృసుతులున్ । దేవనిల ॥ జ ॥

అర్జునుడు॥ అదియిదేమనగూ । డదు సుదతీదేహంబులు వేరుగదా
కర్మత్రజన్మత్రంబులు మారుగదా । తనయుడగాదా । తగదీబోధా
తన్వరో బోరాదా । విడచియిక ॥ ద ॥

ఊర్వ॥ నాతులబాలిటి ఘాతకుడవుగా । ఖాతవిధించెనుగా । నిన్ను
యా । ధా । గనుగోతికి మతిజేడుగా । రాతసుఖింపన్ । జేత
నుగాతన్ నీతులు బలికెదుగా । దగనిబెర ॥ నీతు ॥

9-72 పేజీ-21 లయిను ఖరహరి ప్రియరాగం-ఆదితాళం.

ఊర్వశి॥ శపింతునిదివినుమా । ప్రౌనృపాల సత్తమ । కృపారహి
తనై ॥ శ ॥

సపావుడగు మరుని తాపమునకే । నీపాలబడుబేల విఫలాత్మన
గుచున్ ॥ శ ॥ ౧

అపారసుఖముల కుపాయమగుతను । వుబాసినపుంసకవు బాని
శవుగా ॥ శ ॥ ౨ ॥

మమామహేశులను మానసమునిడి । యమానుమంబున శమిం
పనొల్లక ॥ శ ॥

10-83 పేజీ-17 లయిను బిలహరిరాగం-ఆదితాళం.

మంగళమానారె రిపుమదభంగునకును భసితాంగునకు ॥ ౧ ॥
పుంగవాతురంగునాకు । పురభటనటహాట ఘటితునకు ॥ ౧ ॥
మంగళమిళితాంగునకు । నంగనమణిరజితశృంగమున చెలంగు । కర
కురంగునకు ॥ మం ॥

పాశుపతార్జుననాట్య । రతోషునిక భరితభరతసం॥
భరితునకు । ధరరధునకు । హరిశరునకు। సురవరునకు ॥ మం ॥

సంపూర్ణము